Published from Eluru RNI NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

## కావలెను

లోకల్ RNI కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఏలూరు,భీమవరం జిల్లాల బ్యూరో ఇంఛార్జ్ లు , ఉంగుటూరు, పోలవరం, దెందులూరు,చింతలపూడి, కైకలూరు, నూజివీడు,ఆచంట,ఉండి, తణుకు, నర్సాపురం, తాడేపల్లి గూడెం, పాలకొల్లు, నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి.

చీఫ్ ఎడిటర్ 95021 16677

ఏలూరు ELURU

సంపుటి:01 సంచిక:197 ఆదివారం జులై 27, 2025 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :8 వెల: 3 రూ

Vol.No.01 Issue No.197 Sunday 27 July 2025 Editor: Ankireddypalle Ramamohan Reddy Pages 8 Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



**తొలిరోజు తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గోనున్న సీఎం భారత హైకమిషనర్ సహా సింగపూర్ పారిశ్రామిక ప్రతినిధులతో భేటీ**

# పెట్టుబడులు, బ్రాండ్ ఏపీ ప్రమోషన్ లక్ష్యంగా సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడం, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించను న్నారు. శనివారం రాత్రి 11.15 గంటలకు హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు ప్రయాణమవుతున్న సీఎం... జులై 27 ఉదయం 6:25కి సింగపూర్ చాంఘీ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఐదు రోజుల పాటు సింగపూర్‌లో ఆ దేశానికి చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అలాగే వివిధ ప్రాంతాలను సందర్శింనున్నారు. ముఖ్య మంత్రి వెంట మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు కూడా సింగపూర్ లో పర్యటించనున్నారు. 27వ తేదీ ఉదయం 6 గంటలకు సింగపూర్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్న సిఎం చంద్రబాబు బృందం...పర్యటనలో తొలి రోజు మధ్యాహ్నం 2:00 గంటలకు ఓవిస్ ఆడిటోరియంలో జరిగే తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొంటారు.

ఈ సమావేశానికి సింగపూర్‌తో పాటు మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ తదితర దేశాల నుంచి తెలుగు పారిశ్రామిక వేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడుదారులు, ఉద్యోగులు హాజర వుతారు. ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'తెలుగు డయాస్పోరా'కు దాదాపు 1,500 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిరుద్యోగ యువతకు భారత్ తో పాటు వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులను ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించేలా చేయటం , ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా అవసరమైన ప్రణాళికలు అమలు, నైపుణ్యాభివృద్ధి కల్పన ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అంశా లపై తెలుగు డయాస్పోరా సమావేశం దృష్టి సారించనుంది.

మిగతా 2లో..

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విజయవాడ ప్రజలకు ఇబ్బందులు



**విజయవాడలో డ్రెయిన్ల ఆక్రమణలను తొలగించాలని మంత్రి నారాయణ ఆదేశాలు**

**ఆక్రమణల తొలగింపుతో ఎవరైనా ఇళ్లు కోల్పోతుంటే వారికి టిడ్కో ఇళ్లు కేటాయిస్తాం**

**ప్రజలను ఇబ్బంది పెట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశం కాదు**

**వచ్చే వర్షాకాలం నాటికి విజయవాడ ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటాం...**

**విజయవాడలో సుడిగాలి పర్యటన తర్వాత మంత్రి నారాయణ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల విజయవాడ ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు..నగరంలో డ్రెయిన్ల నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం మధ్యలో నిలిపివేయడంతో వర్షపు నీరు బయటకు వెళ్లకుండా అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. విజయవాడ నగరంలో అవుట్ ఫాల్ డ్రెయిన్ల నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.

అవుట్ ఫాల్ డ్రెయిన్ల ఆక్రమణలతో ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయన్నారు మంత్రి..డ్రెయిన్లను ఆక్రమించడంలో వర్షపు నీరు నిల్వ ఉండిపోయి సమస్యలు వస్తున్నాయని అన్నారు..డ్రెయిన్ల ఆక్రమణలను వెంటనే మార్కింగ్ చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజయవాడ నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు...శనివారం విజయవాడ లో మంత్రి నారాయణ సుడిగాలి పర్యటన చేసారు..

మిగతా 2లో..



# సెప్టెంబర్ 22 నుంచి దసరా ఉత్సవాలు

**ఉత్సవ ఏర్పాట్లపై దుర్గగుడి అధికారులతో ఈవో శీనా నాయక్ సమావేశం**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

దసరా శరన్నవరాత్రులు సమన్వయంతో విజయవంతం చేయడానికి ఇప్పటి నుంచే దుర్గగుడి ఈవో శీనా నాయక్ ప్రత్యేక దృష్టి సారించారు. దసరా ఉత్సవాలు ఏర్పాట్లపై సంబంధిత అధికారుల తో శనివారం సాయంత్రం ఈవో సమావేశం అయ్యారు. దసరా అనగానే విజయవాడలో అతిపెద్ద పండగ వాతావరణం ఏర్పడుతుంది. ఇంద్రకీలాద్రి క్షేత్రంపై వెలిసిన దుర్గమ్మ వారిని దసరా ఉత్సవాల్లో దర్శించుకునేందుకు ఎక్కడెక్కడ నుంచో భక్తులందరూ విజయవాడకు చేరుకుంటారు. హైదరాబాదు నుంచి వచ్చే వాహనాలు కుమ్మరిపాలెం సెంటర్ లోని పున్నమిఘాటు ప్రాంతంలో పార్కింగ్ చేసుకుని పున్నమిఘాట్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల

మిగతా 2లో..

# ఏపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఉభయ సభల సంయుక్త కమిటీల ఏర్పాటు!

**పలు కమిటీలను ప్రకటించిన అయ్యన్న, మోషేను రాజు..2025-26కి గాను కమిటీలు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి సంయుక్త కమిటీలను నేడు ప్రకటించారు. 2025-26 గానుఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కూడిన సంయుక్త కమిటీలను అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు ప్రకటించారు. సదుపాయాల కమిటీ, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీ, అనసూచిత వర్ణముల సంక్షేమ కమిటీ, అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కమిటీ, మహిళా శిశు సంక్షేమం, వికలాంగులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ కమిటీ, అనుగత చట్ట నిర్మాణ కమిటీ, వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ, గ్రంథాలయ కమిటీలను ఏర్పాటు చేశారు.



ఆయా కమిటీలకు చైర్మన్లు/చైర్ పర్సన్లు వీరే...

1. సదుపాయాల కమిటీ- అయ్యన్నపాత్రుడు
2. వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీ- అయ్యన్నపాత్రుడు
3. అనసూచిత వర్ణముల సంక్షేమ కమిటీ- కుమార్ రాజా వర్ల
4. అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ- మిరియాల శిరీషా దేవి
5. అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కమిటీ- మహ్మద్ నజీర్ అహ్మద్
6. మహిళా శిశు సంక్షేమం, వికలాంగులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ కమిటీ- గౌరు చరితారెడ్డి
7. అనుగత చట్ట నిర్మాణ కమిటీ- తోట త్రిమూర్తులు
8. వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ- బీదా రవిచంద్ర
9. గ్రంథాలయ కమిటీ- పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి

# భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

ప్రజాభూమిప్రతినిధి,భద్రాచలం:-

తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం ఉదయం ఏడు గంటల సమయానికి గోదావరి నీటిమట్టం 32.5 అడుగులకు పైగా నమోదైంది. నీటిమట్టం పెరుగుదల కారణంగా స్నాన ఘట్టాల వద్ద మెట్లు వరద నీటిలో మునిగిపోయాయి.ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం కొనసాగితే భద్రాచలం వద్ద నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దుమ్ముగూడెం మండలం పరిధిలోని పర్ణశాల వద్ద నార చీరల ప్రదేశానికి వరద నీరు చేరడంతో పర్యాటకులను అనుమతించడం లేదు.చర్ల మండలంలోని తాలిపేరు జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలం పట్టణంలోకి స్లూయిజ్‌ల ద్వారా వరద నీరు ప్రవేశించకుండా నిరోధించడానికి అధికారులు మోటార్లను ఏర్పాటు చేశారు.

# ఏపి ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారింది : వైఎస్.జగన్

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి (గుంటూరు) :



2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని గణాంకాలతో సహా వైసిపి అధినేత వైఎస్.జగన్ పేర్కొన్నారు. శనివారం ఎక్స్ వేదికగా జగన్ పోస్టు పెట్టారు.

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి పాలనలో దిగజారిన ఆర్థిక పరిస్థితిపై జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. కాగ్ విడుదల చేసిన మంత్లీ కీ ఇండికేటర్ ప్రకారం ... రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు. ఆ నివేదికలో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వనరులు (పన్నులు, పన్నేతర ఆదాయాలు) అత్యంత మందగమనం చూపించాయని అన్నారు. జీఎస్టీ, సేల్స్ టాక్స్ ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే తక్కువగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర స్వంత ఆదాయ వృద్ధి కేవలం 3.47 శాతం మాత్రమే ఉండగా, మొత్తం ఆదాయ రసీదులు 6.14 శాతం వఅద్ధి చూపించాయి. అదే సమయంలో అప్పుల వృద్ధి మాత్రం 15.61 శాతంగా నమోదైంది.

మిగతా 2లో..



# మాల్దీవులతో సంబంధాలు బలోపేతమవ్వడంపై భారత్ ఆసక్తి -ప్రధాని మోదీ

న్యూఢిల్లీ:మాల్దీవులతో సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ ఆసక్తిగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సామర్థ్య నిర్మాణానికి మద్దతు ఇవ్వడానికి కట్టుబడి భారత్ కట్టుబడి

మిగతా 2లో..

# గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అశోక్ గజపతిరాజు




గోవా :గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేశారు. అశోక్‌గజపతిరాజుతో బాంబే హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే ప్రమాణం చేయించారు. గోవా గవర్నర్ బంగ్లా దర్బార్ హాల్‌లో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు,





భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, పలువురు ఏపీ మంత్రులు, అశోక్ కుటుంబంతో పాటు ఆయన సన్నిహితులు, బంధువులు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజును గోవా సీఎం ప్రమోద్ సావంత్, మంత్రి లోకేష్ సత్కరించారు. అశోక్ గజపతిరాజుకి ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

ప్రజాభూమి

## ఏపి ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారింది

మొదటిపేజీ తరువాయి

ఇది ఆర్థిక ఒత్తిడికి సంకేతం అని జగన్ అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఖర్చులు, సొంత ఆదాయాలపై కాకుండా అప్పులపై ఆధారపడుతున్నాయని, ఇది ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా మారిందని జగన్ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డీఎస్పీల మృతి పట్ల వైయస్ జగన్ దిగ్భ్రాంతి

తెలంగాణలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీకి చెందిన ఇద్దరు ఇంటెలిజెన్స్ అధికారులు మృత్యువాత పడడంపై మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీకి చెందిన ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ డీఎస్పీలు చక్రధర రావు, శాంతారావు మృత్యువాత పడడంపై వైయస్ జగన్ విచారం వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సంపాదకీయం

## వైసీపీ పునర్ నిర్మాణం.. మళ్ళీ ప్రయాణం



వైసీపీ ఓడిపోయి పద నాలుగు నెలలు అయింది. 151 సీట్లతో అందలం ఎక్కిన ఒక పార్టీ కేవలం 11 సీట్లకే పరిమితం కావడం అంటే అది షాకులకే పెద్ద షాక్. అందుకే వైసీపీ ఈ షాక్ నుంచి ఏ మాత్రం తట్టుకోలేకపోతోంది, ఇంకా చెప్పాలీ అంటే అసలు తేరుకోలేకపోతోంది. చిత్రమేంటి అంటే ఎందుకు ఓటమి చెందామన్నది మూలల నుంచి వైసీపీలో పరిశోధన కానీ ఆత్మ విమర్శ కానీ జరిగిందా అన్నది. ఈ మాట ఎందుకు అంటే ఓటమిని షాక్ అంటు న్నారు. షాక్ లాంటి రిజల్ట్ వచ్చిందంటే ఏమి జరిగిందో ఆలోచించాలి కదా అన్నది విశ్లేషకుల మాట. ఎంతో మంచి చేసి ఓడిపోయా మని కూడా మధనపడుతున్నారు. మంచి చేస్తే ఓటమి ఒకవేళ ఎదురైనా ఇంతటి భారీ ఓటమి అయితే దక్కదు కదా అన్నది ఒక విశ్లేషణ. కానీ దాని గురించి కాకుండా మేము ఓడిపోయాం, మంచి చేశామని వైసీపీ ఇంకా అలాగే ఆలోచిస్తూ అక్కడే ఉందా అంటే ఆ పార్టీ కీలక నేత రాష్ట్ర స్థాయిలో కో ఆర్డినేటర్ అయిన సజ్జల రామకృష్ణారెడ్డి మాటలను చూస్తే అలాగే ఉన్నాయని అంటున్నారు. మేము ఓడాం, షాక్ తిన్నాం, ఎంతో మంచి చేసినా ఈ ఓటమి సంభవించింది అని ఒక ఇంటర్వ్యూలో సజ్జల వ్యాఖ్యానించారు. అయితే ఈ ఓటమి నుంచి నెమ్మదిగా బయటకు వచ్చి పుంజుకుంటున్నామని ఆయన చెప్పారు. మేము మళ్ళీ జోరెత్తుతామని కూడా ధీమా వ్యక్తం చేశారు. ధీమా ఉండడం కూడా ఒక వ్యవస్థ కు అయినా వ్యక్తికి అయినా మంచిదే. అదే ఆయన వ్యక్తం చేశారు.

జగన్ రోజుకు రెండు వందల మంది దాకా కార్యకర్తలను కలుస్తున్నారు అని సజ్జల మరో మాట చెప్పారు. వారి నుంచి బహుశా ఫీడ్ బ్యాక్ ఏమైనా తీసుకుంటున్నారేమో అనుకోవాలి. ఇది మంచి పరిణామం గానే భావించాలి కూడా. క్యాడర్ అంటే నడిచే పార్టీగా చూడాలి. పార్టీకి వారే ప్రాణ వాయువు, వారే రక్తం అని కూడా భావించాలి. అలాంటి క్యాడర్ తో ఎంత దగ్గరగా ఉంటే ఎంతలా మమేకం అయితే ఫలితాలు అంత బాగా వస్తాయని రాజకీయ చరిత్ర నిరూపించింది. సో వైసీపీ ఈ రూట్ కరెక్ట్ గానే ఉంది. మరో వైపు చూస్తే సజ్జల ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం మీద హాట్ కామెంట్స్ చేశారు. అరాచక పాలన అన్నారు. అంటే కూటమి ప్రజలకు ఏ మేలు చేయలేదని భావంతోనే అన్నారనుకోవాలి. లేదా తమ పార్టీ నాయకులను వరసబెట్టి జైలులో పెడుతోంది కాబట్టి కూడా అని భావించాలి. ప్రజా సమస్యల మీద ఎలుగెత్తి పోరాడుతున్నామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ చేయాల్సింది అదే. అందుకే సజ్జల కూడా విపక్షంగా వైసీపీ మరింత దూకుడుని రానున్న కాలంలో చూపిస్తుందని అన్నారు. అదే విధంగా ఆయన ఇంకో మాట చెప్పారు. పార్టీని పునర్ నిర్మిస్తున్నామని. అది కూడా అవసరమే. పార్టీ అన్నాక అది నిరంతర ప్రవాహం లాంటిది. పాత నీరు పోవాలి, కొత్త నీరు రావాలి. ఎక్కడ ఒడిదుడుకులు వచ్చినా సరిచేసుకుని ముందుకు సాగాలి.

ఆ విధంగా చేస్తేన పార్టీ ఒక జీవనదిగా దూకుడుగా ముందుకు సాగుతుంది. అంతే కాదు కమిటీలు వేస్తున్నామని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి కమిటీలతో పార్టీకి కొత్త రూపూ షేపూ తెస్తున్నామని అన్నారు. చివరిగా ఆయన మరో మాట చెప్పారు. పార్టీ తన ప్రయాణాన్ని మళ్ళీ ప్రారంభిస్తోంది అని. అంటే 2011లో పుట్టిన వైసీపీ 2024 వరకూ నిరాటంకంగా ఏ ఇబ్బందులు లేకుండా ప్రయాణించింది అనుకోవాలి. అయితే వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం అయితే ఈ ప్రస్థానంలో ఎక్కడా కనిపించలేదు. తొలిసారి భారీ ఓటమి దక్కింది. దాంతో ఆగి చెక్ చేసుకోవా ల్సిన ఆవశ్యకత ఏర్పడింది. బహుశా ఈ విషయంలో కనుక వైసీపీ అన్నీ ఆలోచించుకుని ముందుకు సాగితే మాత్రం మంచి రోజులు వచ్చినట్లే అని పార్టీవాదులు అంతా అంటున్నారు. వైసీపీ పునర్ నిర్మాణం కానీ మళ్ళీ ప్రయాణం కానీ అన్నీ మేలు చేసేవే అని చెబుతున్నారు. అయితే ఏది చేసినా అది పూర్తి నిబద్ధతతో చేయాలి. ఆత్మ విమర్శ ఎపుడూ మేలు చేసేదే. వైసీపీ ఆ బాటన కానీ నడిస్తే మాత్రం భవిష్యత్తుల్లో మళ్ళీ పుంజుకోవచ్చు. ఆ దిశగానే సజ్జల వ్యాఖ్యలు ఉన్నాయి. సో వైసీపీ ఫ్యాన్ కి రిపేర్లు జరిగి ఆ పార్టీ జెండా ఎగిరితే పార్టీని నమ్ముకున్న లక్షలాది మందికి మేలు జరిగినట్లే అని అంటున్నారు.

## పెట్టుబడులు, బ్రాండ్ ఏపీ ప్రమోషన్ లక్ష్యంగా సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన

మొదటిపేజీ తరువాయి

అలాగే తెలుగు డయాస్పోరా వేదిక నుంచి జీరో పావర్టీ మిషన్ లో భాగమైన -P4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలుగు పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలను సీఎం చంద్రబాబు కోరనున్నారు. తొలిగంట నుంచే పారిశ్రామికవేత్తలతో భేటీ సింగపూర్ కు చేరుకున్న అనంతరం తొలి గంట నుంచే ముఖ్యమంత్రి వివిధ పారిశ్రామిక వేత్తలు, సింగపూర్ లో భారత హై కమిషనర్ లతో వరుసగా భేటీ కానున్నారు. విమానాశ్రయం నుంచి బస చేసే హోటల్ కు చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ కానున్నారు. అనంతరం 11:30 గంటలకు సింగపూర్ లోని ప్రముఖ సంస్థ సుర్బనా జురాంగ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ఎవర్‌సెండాయ్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ తన్ శ్రీ డాటో ఏ.కె. నాథన్ తో పెట్టుబడుల అంశంపై చర్చించనున్నారు. సాయంత్రం భారత హైకమీషనర్ నివాసంలో విందు సమావే శానికి ముఖ్యమంత్రి పాల్గొనున్నారు. పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అధ్యయనంపర్యటనలో రెండో రోజు జూలై 28 తేదీన సింగపూర్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. నగరాలు, పట్టణ ప్రాంతాల్లో సుస్థిరాభివృద్ధి ప్రణాళికలపై అధ్యయనం కోసం సింగూర్ లోని బిడదారి ఎస్టేట్ ను ముఖ్యమంత్రి బృందం సందర్శించనుంది. సస్టైనబుల్ అర్బన్ డెవలప్మెంట్ పై నిర్వహించే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు లోనూ సీఎం బృందం పాల్గోనుంది. యువతకు క్రీడలపై ఆసక్తి కలిగించేలా సింగపూర్ నిర్మించిన స్పోర్ట్స్ స్కూల్ ను కూడా ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు సందర్శించనున్నారు. పోర్ట్ ఆధారిత పారిశ్రామికీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టు ఆధారిత ఎకో సిస్టం తదితర అంశాలను కూడా పరిశీలించేం దుకు సీఎం చంద్రబాబు బృందం టువాస్ పోర్టులో పర్యటించ నుంది. పెట్టుబడిదారులతో నెట్‌వర్కింగ్ కోసం ఆంధ్రప్రదేశ్ - సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్‌షో కార్యక్రమం లోనూ ముఖ్యమంత్రి పాల్గోంటారు.

సింగపూర్ బిజినెస్ లీడర్లతో భేటీలుముఖ్యమంత్రి బృందం జూలై 29 తేదీన ఏఐ సింగపూర్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, కేప్పెల్ , జీఐసీ లాంటి ప్రముఖ సంస్థలతో వరుసగా భేటీ కానుంది. ఐటీ, ఫిన్ టెక్ బిజినెస్ రౌండ టేబుల్ లో 10కి పైగా అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమై చర్చలు జరుపనున్నారు. అనంతరం సింగపూర్ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. అలాగే సింగపూర్ మాజీ ప్రధాన మంత్రి లీ హ్సియన్ లూంగ్‌తో సమావేశం అవుతారు. సింగపూర్ లోని జురాంగ్ పెట్రోకెమి కల్ ఐలాండ్ సందర్శించి పారిశ్రామిక అభివృద్ధి మోడల్‌పై అధ్యయనం చేస్తారు. అలాగే సింగపూర్ లోని ప్రముఖ కంపెనీల సీఈఓల రౌండ్ టేబుల్ సమావేశంలో పోర్టులు, మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం చర్చలు, సమావేశాలునాలుగో రోజు పర్యటనలో భాగంగా జూలై 30 తేదీన సీఎం కేపిటా ల్యాండ్, సుమితోమో మిట్సుయి బ్యాంక్, టెమసెక్ సంస్థలతో సీఎం సమావేశం అవుతారు.

సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం భేటీ కానున్నారు. జూలై 31 తేదీ సింగపూర్ హోం మంత్రి కె.షణ్ముగంతో పాటు స్థానిక ప్రతిని ధులతో సమావేశం కానున్న సీఎం అదే రోజు రాత్రి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారు. ఐదు రోజుల పర్యటన...29 కార్యక్రమాలుఐదు రోజుల సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు మొత్తం 29 కార్యక్రమాలకు హాజరు కానున్నారు. అందులో 6 ప్రభుత్వ భేటీలు, 14 వన్-టు-వన్ సమావేశాలు. 4 సందర్శనలు, 3 రౌండ్ టేబుల్ సమావేశాలు, 2 డయాస్పోరా, రోడ్‌షో కార్యక్రమాలు నిర్వ హించనున్నారు. రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ఐటీ, పరిశ్రమలు, అర్బన్ డెవలప్‌మెంట్, క్రీడలు, నౌకాశ్రయాలు, ఫిన్‌టెక్ రంగాల్లో అనేక అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలపై ముఖ్యమంత్రి చర్చలు జరుపుతారు. ఈ పర్యటన రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడుల రాకకు గేట్‌వేగా నిలవనుంది. క్రీడారంగం అభివృద్ధి, పోర్ట్ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ముందడుగు పడనుంది.

## గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విజయవాడ ప్రజలకు ఇబ్బందులు

మొదటిపేజీ తరువాయి

శనివారం ఉదయం నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు మంత్రి.గుణదల పుల్లేటికట్ట,దర్శిపేట,పకీరు గూడెంలో అవుట్ ఫాల్ డ్రెయిన్లు,బెంజిసర్కిల్ ఫ్లైఓవర్ దిగువన వర్షం నీరు నిల్వ ఉండే ప్రాంతాలతో పాటు ఆటోనగర్ లోని వీఎంసీ శాటిలైట్ స్టేషన్ ను మంత్రి నారాయణ పరిశీలించారు...కొన్ని చోట్ల డ్రెయిన్లు వెడల్పుగా ఉండగా...మరికొన్ని చోట్ల ఇరుకుగా ఉండటంపై అధికారులను వివరణ అడిగారు మంత్రి..మరికొన్ని ప్రాంతా ల్లో ఇళ్ల నిర్మాణాలతో పాటు ప్రహరీగోడలను అవుట్ ఫాల్ డ్రెయిన్ల ను ఆక్రమించి నిర్మించడాన్ని గుర్తించారు..అవుట్ ఫాల్ డ్రెయిన్లు ప్రవాహానికి ఇబ్బందిగా మారిన అక్రమ కట్టడాలు తొలగించాలని VMC కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసారు.విజయవాడ సిటీలో వర్షపు నీరు బయటికి వెళ్లేలా డ్రైనేజీల నిర్మాణానికి 2014 -19 మధ్య కాలంలో 500 కోట్లతో పనులు ప్రారంభించి 55 శాతం పూర్తిచేసా మన్నారు. ..అయితే గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రారంభించాం.ఆ పనులను నిలిపేసింది...దీంతో వర్షపు నీరు సిటీలో నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి ఎదురవుతుంది.

మరోవైపు చాలాచోట్ల డ్రెయిన్లు ఆక్రమణకు గురయ్యాయి.. .10 అడుగులు ఉండాల్సిన చోట డ్రెయిన్లు 2 అడుగులు మాత్రమే ఉన్నాయి..ఇలాగైతే నీరు బయటకు ఎలా వెళ్తుందన్నారు మంత్రి...అందుకే ఆక్రమణలను మార్కింగ్ చేసి డ్రెయిన్లు వెడల్పు చేయాలని కమిషనర్ ను ఆదేశిం చాను...ఆక్రమణలు ఉన్న చోట స్థానిక ప్రజాప్రతినిధులు వారితో మాట్లాడతారు..

ఎవరైనా ఇళ్లు కోల్పోతుంటే వారికి టిడ్కో ఇళ్లు కేటాయిస్తాం..పేదలను ఇబ్బంది పెట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశం కాదని...కానీ ప్రజల ఇబ్బందులు తొలగిం చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.వీఎంసీ,సీఆర్డీయే నిధులతో విజయవాడలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు చేస్తామన్న మంత్రి....సెప్టెంబర్ నుంచి పనులు ప్రారంభించి 6 నెలల్లో పూర్తి చేసి వచ్చే వర్షాకాలం నాటికి విజయవాడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని మంత్రి నారాయణ తెలిపారు...బుడమేరు ఆక్రమణలపై త్వరలో నిర్ణయం..బుడమేరు ఆక్రమణల పై ఇరిగేషన్ శాఖ సాంకేతిక కమిటీ నియమించిందని...ఆ కమిటీ త్వరలో నివేదిక ఇస్తుందన్నారు.

అయితే బుడమేరు ను వెడల్పు చేయడమా....లేక గట్లు ఎత్తు పెంచడమా అనే దానిపై కూడా టెక్నికల్ కమిటీ పరిశీలిస్తుందన్నారు...విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకుని త్వరలో ఓ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

మంత్రి నారాయణ విజయవాడ పర్యటనలో ప్రజారోగ్య విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ ప్రభాకర్,విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ ఎం ధ్యానచంద్ర,వీఎంసీ చీఫ్ ఇంజినీర్ శ్రీనాథ్ రెడ్డి,ఇతర ఇంజినీర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 22 నుంచి దసరా ఉత్సవాలు

మొదటిపేజీ తరువాయి

ద్వారా కొండపైకి దర్శనానికి వస్తారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సీతమ్మ వారి పాదాలు, స్టేట్ గెస్ట్ హౌస్ నుంచి వాహనాలు, ప్రతిరోజు జరిగే కుంకుమార్చన ప్రజలకు ప్రత్యేకంగా చర్యలు, దివ్యాంగులకు వృద్ధులకు బస్సు సౌకర్యం, వినాయకుని గుడి నుంచి కొండపై వరకు క్యూ లైన్లు ఏర్పాట్లు ఈ విధంగా వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్ట నున్నారు. అలంకారాలు పై ప్రత్యేక దృష్టి అమ్మవారికి అలంకారాలు, సువాసిని పూజలు, కుంకుమార్చన పూజలు, దసరా ఉత్సవాల్లో భక్తులకు ప్రత్యేకంగా సదుపాయాలు వాటిపై దృష్టి సారించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అమ్మవారి ఆలయంలో దసరాల్లో ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులందరూ ఈ సాంస్కృతి కార్యక్రమాలు తిలకిస్తారు. కార్యక్రమంలో పాల్గొనాలందరికి ప్రసాదాలు పంపిణీ చేస్తుంటారు. అన్నప్రసా దాలు పంపిణీ ఉత్సవ రోజుల్లో అన్నప్రసాదాలు పంపిణీ భక్తులందరి నిర్వహిస్తూ ఉంటారు. అదేవిధంగా ఉత్సవాల్లో పాల్గొనే డిప్యూటేషన్ పై దుర్గ గుడికి వచ్చే అధికారులకు ఉద్యోగులకు, ఉత్సవాల నిర్వహణ కవర్ చేసే మీడియా ప్రతినిధులకు సంబంధిత ఏర్పాట్లపై చర్యలు. ప్రత్యేకంగా ప్రభుత్వ శాఖలతో సమన్వయం దసరా ఉత్సవాల్లో పాల్గొనే వివిధ ప్రభుత్వ శాఖల వారితో సమన్వయం చేసుకొని దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించ డమే లక్ష్యంగా ఏర్పాట్లు నిర్వహణ కొనసాగుతోంది. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 11 వరకు దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు తీసుకోవలసిన ఏర్పాట్లపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు.సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 02 వ తేదీ వరకు 11 రోజులు జరిగే శ్రీ దుర్గమ్మ వారి దసరా మహోత్సవాలు సందర్భంగా ఏర్పాట్లు గురించి ఎన్. టి. ఆర్. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఈ నెల 29న జరిగే దసరా మొదటి సమన్వయ సమావేశం నకు కార్యాచరణ సమావేశం జరగనుంది. సామాన్య భక్తులకే తొలి ప్రాధాన్యత నిత్యం దసరాల్లో అమ్మవారి ఆలయానికి వచ్చే సామాన్య భక్తులకే తొలి ప్రాధాన్యత ఇచ్చి అందుకు అనుగుణంగా ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు. గత దసరా ఉత్సవాల తీరు గురించి సంబంధిత అధికారులు వివరించారు.ఈ సమావేశం లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ కమిషనర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## మాల్దీవులతో సంబంధాలు బలోపేతమవ్వడంపై భారత్ ఆసక్తి

మొదటిపేజీ తరువాయి

ఉందని పేర్కొన్నారు. మాల్దీవుల పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ, శనివారం దేశ ఉపాధ్యక్షుడు ఉజ్ హుస్సేన్ మహ్మద్, ఉపాధ్యక్షుడు హుస్సేన్ మహ్మద్ లతీఫ్ సహా పలువురు నేతలతో భేటీ అయ్యారు. భారత్- మాల్దీవుల మధ్య కీలక సంబంధాల అంశాలపై దృష్టి సారించారని తెలిపారు.'మౌలిక వసతులు, సాంకేతికత, వాతావరణ మార్పు, ఇంధనం వంటి అనేక రంగాల్లో మా దేశాలు సన్నిహితంగా పనిచేస్తున్నాయి. ఇది మన ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంది. రానున్న సంవత్సరాల్లో ఈ భాగస్వామ్యం మరింతగా బలోపేతం చేసుకోవాలని ఆశిస్తున్నా' అని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

అలాగే మాల్దీవుల పార్లమెంట్ స్పీకర్ అబ్దుల్ రహీం అబ్దుల్లాను కూడా ప్రధాని కలిశారు. వారితో భారత్- మాల్దీవుల మధ్య బలమైన స్నేహబంధం, అలాగే రెండు దేశాల పార్లమెంట్ మధ్యఉన్న సన్నిహిత సబంధాల గురించి చర్చించినట్లు ప్రధాని మోదీ తెలిపారు.

మాల్జీవుల మాజీ అధ్యక్షుడు నషీద్‌ను ప్రధాని మోదీ కలుసుకున్నారు. ఇరుదేశాల మధ్య బలమైన స్నేహబంధానికి ఆయన ఎల్లప్పుడూ మద్దతుదారుగానే ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు.

భారత్‌తో విడదీరాయని బంధం ఉంది : మొహమ్మద్ ముయిజ్జు

భారత్, మాల్దీవులు మధ్య దౌత్య సంబంధాలకు అతీతంగా విడదీయరాని బంధం ఉందని మొహమ్మద్ ముయిజ్జు ఉద్ఘాటించారు. ఇరుదేశాల సుదీర్ఘ బంధానికి హిందూ మహాసముద్రమే సజీవ సాక్ష్యమన్నారు. మాల్దీవులు పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమైన ముయిజ్జు, భారత్ ఇస్తోన్న నిరంతర మద్దతు, స్థిరమైన స్నేహానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాదితో ఇరుదేశాల మధ్య దౌత్యసంబంధాలకు 60 పూర్తి అవుతోన్న నేపథ్యంలో ఉమ్మడి చరిత్ర, శాశ్వత భాగస్వామ్యానికి రెండు దేశాల సంబంధాలు ప్రతిబింబంగా నిలుస్తాయని చెప్పారు. ఇరుదేశాల మధ్య శతాబ్దాల నాటి లోతైన సంబధాలు ఉన్నాయన్నారు. ఎలాంటి విపత్తులు, సంక్షోభాల సమయంలోనైనా భారత్ తమకు అండగా నిలిచిందని ముయిజ్జు కొనియాడారు. వేగంగా స్పందించి భారత్ ఆపన్నహస్తాన్ని అందించిందని ఆయన ప్రశంసించారు.

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయని కేటీఆర్ భయపడుతున్నారు: సీఎం రమేశ్

సీఎం రమేశ్ కు రేవంత్ రెడ్డి భారీ నామినేషన్ వర్క్ ఇచ్చారన్న కేటీఆర్!

రేవంత్ పై బురద చల్లడం కోసం తనపై ఆరోపణలు చేస్తున్నారన్న సీఎం రమేశ్

కేటీఆర్ ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమని స్పష్టీకరణ



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీలో రూ.1,660 కోట్ల రోడ్డు పనులు ఇచ్చారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించడం తెలిసిందే. దీనిపై సీఎం రమేశ్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో తనకు సీఎం రేవంత్ రెడ్డి భారీ నామినేషన్ వర్క్ ఇచ్చారంటూ కేటీఆర్ మాట్లాడుతున్న దాంట్లో నిజం లేదని సీఎం రమేశ్ స్పష్టం చేశారు. తనపై చేస్తున్న అసత్య ఆరోపణల పట్ల బహిరంగ చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిపై బురద చల్లడం కోసం తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయన్న భయం కేటీఆర్ లో కనిపిస్తోం దని అన్నారు. ఏపీలో జగన్ కు ఇంటి పోరు ఉన్నట్టే, కేటీఆర్ కు కూడా ఇంటి సమస్య ఉన్నట్టుందని సీఎం రమేశ్ వ్యాఖ్యానించారు. నాడు కవిత జైల్లో ఉన్నప్పుడు కేటీఆర్ ఢిల్లీలో నా ఇంటికి వచ్చిన సంగతి... కేసులు ఎత్తివేస్తే బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేస్తామని చెప్పిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు.

## గాజువాక జోనల్ కార్యాలయాన్ని అకస్మిక తనిఖీ చేసిన జీవీఎంసీ కమిషనర్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ 6 వ జోన్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ గాజువాక జోనల్ కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ముఖ్యంగా పట్టణ ప్రణాళిక , ప్రజారోగ్యం , రెవిన్యూ , ఇంజనీరింగ్ విభాగాలను పరిశీలించారు. కార్యాలయంలోని సీలింగ్ లు పాడయినందున వాటి మరమ్మత్తులు ,పెయింటింగ్ లకు అంచనాలను తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జోనల్ కార్యాలయంలో వార్డు కార్పొరేటర్లు లేళ్ల కోటేశ్వరరావు, పులి లక్ష్మీబాయి, రాజాన రామారావులు జీవీఎంసీ కమిషనర్ ను కలసి వార్డులలోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిశీలించి చర్యలు చేపడతానని వారికి కమిషనర్ తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ జోనల్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ గాజువాక పరిధిలో రెవెన్యూ వసూళ్ల వివరాలను ఆరా తీసి పన్నుల వసూలు సరిగా జరగటం లేదని ,ప్రత్యేక దృష్టి సారించాలని జోనల్ కమిషనర్ శేషాద్రి కు ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు, రాత్రి పారిశుద్ధ్య పనులు నిర్వహణ, పందుల నియంత్రణ,బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు జారీ చేయు విధానము, ప్రభుత్వ స్థలాల ఆక్రమణ, అక్రమ కట్టడాలు,అనుమతి లేని భవనాలు, ఇంజనీరింగ్ విభాగమునకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలను ఆయా శాఖ అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేస్తూ అదేశాలను జారీ చేశారు. ఈ తనిఖీకి ముందుగా కమిషనర్ గాజువాక జోన్ 69 వ వార్డు పరిధిలోని తుంగ్లాం ప్రాంతంలో గల ఆట స్థలాన్ని పరిశీలించారు. ఈ క్రీడా స్థలాన్ని అభివృద్ధి పరిచేందుకు అంచనాలు తయారు చేయాలని డిడిహెచ్ దామోదరావును, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 6 వ జోనల్ కమిషనర్ బి ఆర్ ఎస్.శేషాద్రి , పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట్రావు, రెవిన్యూ ఆఫీసర్ రామనారాయణ, కార్యనిర్వాహక ఇంజనీరు ఎంఆర్ఎస్ అప్పారావు, ఏపిడి లు గంగాధర్, దుర్గాప్రసాద్ సహాయక ఇంజనీర్లు ఇతర జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాశిరకం మద్యం కుంభకోణంపై టీడీపీ నేత నజీర్ తీవ్ర వ్యాఖ్యలు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



రాష్ట్రంలో గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన నాశిరకం మద్యం కుంభకోణంపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్ తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, “ఇది కేవలం ఆర్థిక కుంభకోణం మాత్రమే కాదు, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించిన అత్యంత ఘోరమైన ఘటన” అన్నారు. నజీర్ మాట్లాడుతూ, “ఈ కుంభకోణంలో హవాలా రూపంలో కమీషన్లు పంపిణీ చేయడం, నాశిరకం మద్యం విక్రయాలు వల్ల చాలామందికి కిడ్నీ, లివర్ సంబంధిత ఆరోగ్య సమస్యలు తలెత్తినట్లు నిర్ధారణ అయింది. ఇప్పటికే 300 పేజీలు ఛార్జ్‌షీట్లు దాఖలయ్యాయి” అని తెలిపారు. ఇటీవల వైసీపీ నేతలు ఇస్తున్న వివరణలు పూర్తి అవాస్తవమని, అమర్ చేసిన వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యంగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. “ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడినవారికి శిక్ష తప్పదని, ఇందుకు సంబంధించిన అన్ని ఆధారాలతో చర్చి కూడా దాఖలు చేశాం” అని నజీర్ పేర్కొన్నారు. అంతేగాక, “23 లక్షల రూపాయలు చెల్లిస్తే గోల్డెన్ వీసా వస్తుందంటూ వైసీపీ నేతలు చేసే ప్రకటనలు ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నాయి. వారు పొందిన సొమ్ము వాస్తవంగా ఎక్కడి నుంచి వచ్చిందో ప్రజలకు చెప్పాలి” అని డిమాండ్ చేశారు.

## రాయితీ తో మీ ఇంటి పై సోలార్ రూఫ్ టాప్ ఎస్.ఈ శ్యాం బాబు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



రాయితీ తో మీ ఇంటి పై సోలార్ రూ ఫ్ టాప్ అమర్చు కో వచ్చునీ ఏ.పి.ఈ పి డి సి ఎల్ సుపెరిండెంట్ జి. శ్యాం బాబు స్పష్టం చేశారు .. శనివారం 72 వ వార్డు మెహర్ నగర్ లో సోలార్ రూఫ్ టాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి ఎస్.ఈ శ్యాం బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం సూర్య ఘ ర్ యోజన పథకం ద్వారా ఇంటి యజమానులకు సోలార్ రూ ఫ్ టాప్ ఏర్పాటు చేసు కోవడానికి అవ కాశం కల్పించిందని అన్నారు . సోలార్ రూ ఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఆదా అవుతుంది అని అన్నారు. బ్యాంకులు కూడా రుణాలు మంజూరు చేస్తాయని అన్నారు . ఇంకా ఈ కార్యక్రమంలో ఈ ఈ బి.కె.నాయుడు , డి.ఈ ఈ పార్థ సారథి. ఏ.ఈ.ఈ అర్.వి.రామకృష్ణ పాల్గొన్నారు . వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మెహర్ నగర్ ప్రతినిధులు రఫీ , కాళీ ప్రసాద్ , ఈశ్వర్ రావు ,అప్పారావు ,సీపీఐ జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్ పాల్గొన్నారు .

## అనుమతి లేని ప్లాట్ల క్రమబద్ధీకరణకు గడువు పెంపు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని అనుమతి లేని ప్లాట్లు, లేఅవుట్లను క్రమబద్ధీకరణకు ప్రభుత్వం గడువు పెంచిందని మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజేశారు. గతంలో 31-12-2020 తేదీ వరకు లేఅవుట్,అనుమతి లేని ప్లాట్లు క్రమబద్ధీకరణకు అనుమతులు లభించాయన్నారు. తాజాగా మరొకసారి 30-07-2025 వరకు ప్రభుత్వం మరొకసారి గడువు పొడిగించిందని ఆయన తెలిపారు. లేఔట్ లో ప్లాట్ల క్రమబద్ధీకరణ కావాలంటే లే అవుట్ కు సంబంధించిన ప్లాట్ లలో ఒక ప్లాట్ అయినా విక్రయించి ఉండాలన్నారు. అలాగే 30.06.2025 లోపు రిజిస్టర్ అయిన ప్లాట్లు మాత్రమే క్రమబద్ధీకరణ అయితాయని ఆయన తెలిపారు కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాముడు కోరారు.

## ఘనంగా జరిగిన ఫ్రెషర్స్ డేప్రిన్సిపాల్ పురుషోత్తం రెడ్డి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని సాయి నగర్ లో గల శ్రీ సాయి కృపా జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే ను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలవల మహేష్, పెద్దారెడ్డి,డైరెక్టర్లు భగవంతు రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు అని తెలిపారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోగలరని తెలిపారు. అనంతరం నూతనంగా చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## ఉచిత కంటి ఆసుపత్రి వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి లయన్స్ క్లబ్ కమిటీ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణములో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఈనెల 27వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు ఆకులేటి రమేష్ బాబు,కార్యదర్శి ఉలవల నాగేంద్ర, కోశాధికారి కొత్తపాలెం వెంకటేష్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ,గత కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు కంటి ఆపరేషన్లతో పాటు ఉచితంగా అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శిబిర దాతగా కీర్తిశేషులు పల్లెం నాగమ్మ, కీర్తిశేషులు పల్లెం శ్రీనివాసులు జ్ఞాపకార్థం కుమారుడు పల్లెం వేణుగోపాల్ వారి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నారని తెలిపారు. నిరుపేదలు ఈ శిబిరంలో పాల్గొని మీ అందత్వాన్ని తొలగించుకొని కంటి వెలుగును ప్రసాదించుకోవాలని తెలిపారు. ప్రముఖ కంటి డాక్టర్ కిరణ్ కుమార్ వారి బృందం చే కంటి వైద్య నిపుణులచే ఆపరేషన్లు నిర్వహించబడినది తెలిపారు. బిపి, షుగర్ ఉన్నవారు వాటిని అదుపులో ఉంచుకున్న తర్వాతనే ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. కంటి వైద్య చికిత్సలు అయిన పిదప ఆపరేషన్ కు ఎంపికైన వారు మూడు పాస్పోర్ట్ ఫోటోలు,ఆధార్ కార్డు,రేషన్ కార్డు జిరాక్స్ తో ఫోన్ నెంబర్తో చిరునామా ఇవ్వాలని తెలిపారు. పట్టణంలోని ఎర్రగుంట్ల లయన్స్ కంటి ఆసుపత్రిలోనే ఉచితంగా కంటి ఆపరేషన్లు, ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వబడునని తెలిపారు. గతంలో ఆపరేషన్ కు ఎంపికై రానివారు కూడా అర్హులని తెలిపారు.

## శిశు వికాస ప్రగతి సూచికలపై దృష్టిపెట్టండి- చిన్నారుల క్షేమంతో పాటు సంక్షేమమూ కీలకం

### - మిషన్ వాత్సల్యను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి
### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



స్వర్ణాంధ్ర సాకారం దిశగా చేస్తున్న ప్రయాణంలో శిశు వికాస కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)పై దృష్టిసారించాలని, ఇందుకు స్వచ్ఛంద సంస్థలు, శిశు సంక్షేమ కమిటీలతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో మిషన్ వాత్సల్యపై సమన్వయ సమావేశం జరిగింది. మిషన్ వాత్సల్య లక్ష్యాలు, జిల్లాలో వాటి సాధనలో పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిశు సంరక్షణ చట్టాలు, కుటుంబ ఆధారిత సంరక్షణకు ప్రోత్సాహం, సంస్థాగత మద్దతు, ఆర్థిక సహకారం, శిశు సంరక్షణ పథకాలు తదితరాల అనుసంధానంతో మిషన్ వాత్సల్య అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భావితరాలను మీ చేతిలో పెట్టామని.. వారి సమగ్ర అభివృద్ధికి సమష్టిగా కృషిచేయాలని సూచించారు. ఎత్తుకు తగిన బరువు, పూర్వ ప్రాథమిక విద్య, శారీరక-మానసిక ఆరోగ్యం వంటివాటిపై దృష్టిపెట్టాలని ఇందుకు అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది నిరంతర పర్యవేక్షణ కీలకమన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న, అవసరాలుగల చిన్నారుల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ వాత్సల్యను అమలుచేస్తున్నాయని.. 2023-24 నుంచి 2024-25 వరకు తల్లి లేదా తండ్రి లేని, తల్లిదండ్రులు లేని 18 ఏళ్లలోపు 551 మంది బాలబాలికలకు ఈ పథకం ద్వారా నెలకు రూ. 4 వేలు చొప్పున దాదాపు రూ. 2.73 కోట్లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ఏర్పాటుచేసిన చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీలు క్రియాశీలంగా పనిచేసేలా చూడాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో బాల్య వివాహాలు, పోక్సో, బాలల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. జిల్లాలో ఉన్న 16 బాలల సంరక్షణ కేంద్రాలు ద్వారా నాణ్యమైన పారదర్శకమైన సేవలందించాలని, రెస్క్యూ చేసిన బాలబాలికలను జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్-2015 ప్రకారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచి వారి ఆదేశాల మేరకు బాలల సంరక్షణ కేంద్రాల్లో వసతి కల్పించాలని సూచించారు. ప్రతి నెలా సమన్వయ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడంలోనూ, బడి బయట ఉన్న చిన్నారులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, జువైనల్ డిపార్ట్‌మెంట్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ సువార్త, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రాజేశ్వరరావు, డీపీవోలు సత్యవతి, జ్యోతి, సీడబ్ల్యూసీ సభ్యులు రవి భార్గవ్, సీడీపీవోలు, డీసీపీయూ సిబ్బంది, పర్యవేక్షకులు, బాలల కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పింఛను పథకంలో పునఃపరిశీలన వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశా

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



ఎన్టీఆర్ భరోసా పింఛను పథకంలో విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగుల)లో పునఃపరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశా అధికారులను ఆదేశించారు.

పింఛన్ల పునఃపరిశీలన (రీ అసెస్మెంట్ ఆఫ్ పెన్షన్లు)లో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య, జిల్లా పరిషత్, నగరపాలక సంస్థ, మున్సిపల్ కమిషనర్లతో శనివారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 27,235 మంది విభిన్న ప్రతిభావంతులకు చెందిన లబ్ధిదారులు ప్రతినెల పింఛన్లు పొందుతున్నారన్నారు. వీరిలో శారీరక వైకల్యం, నేత్ర సమస్యలు,వినికిడి సమస్యలు, మానసిక అనారోగ్యం, మానసిక అస్వస్థత, బహుళ వైకల్యం వంటి విభాగాలకు చెందినవారున్నారన్నారు. అయితే వీరిలో 15,607 మంది లబ్ధిదారుల పునః పరిశీలన పూర్తిచేయడం జరిగిందని, ఇంకనూ మిగిలిన 11,628 లబ్ధిదారుల పునః పరిశీలన కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పూర్తిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసి పునః పరిశీలన (రీ అసెస్మెంట్ ) పూర్తి చేయాలని, క్యాంపుల సమాచారాన్ని లబ్ధిదారులకు ముందుగా తెలియజేయాలన్నారు. సమావేశంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డిసిహెచ్ఎస్ డా. కేవీఎస్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్లు ఉన్నారు.

## ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి..!

### - ఎంఈఓ కు వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్, ఎన్ ఎస్ యు ఐ ల వినతి

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



గుంతకల్లు పట్టణంలో ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని తక్షణం వాటిపై చర్యలు తీసుకోవాలని వైయస్సార్ స్టూడెంట్ యూనియన్, ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు శనివారం వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్, ఎన్ ఎస్ యుఐ గుంతకల్లు నియోజకవర్గ అధ్యక్షుడు అక్షయ్ లు ఎంఈఓ -1 మస్తాన్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని వారు అన్నారు. కొత్తగా ప్లే స్కూళ్లు ,, కిడ్స్ ప్లే స్కూళ్ల పేరుతో అనేకం పుట్టగొడుగుల పుట్టుకొచ్చాయన్నారు. ప్లే స్కూల్స్ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. కానీ సంబంధిత అధికారులు వీటన్నింటిని చూసీ చూడనట్లుగా వ్యవహరించడం బాధాకరమన్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఒక భవనానికి మాత్రమే అనుమతి తీసుకొని రెండు మూడు భవనాల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల వద్ద వేలాది రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మరీ దారుణమైన పరిస్థితి ఏమిటంటే ప్రైవేటు, కార్పొరేట్, కిడ్స్, ప్లే స్కూళ్లు నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి రూ.15 వేల నుండి రూ.25 వేల వరకు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇంత మొత్తాదులో ఫీజులు ఏంటని తల్లిదండ్రులు నిలదీస్తే మీ ఇష్టం ఉంటే చదివించండి.. లేదంటే లేదు అని యాజమాన్యాలు నిక్కచ్చిగా మాట్లాడుతున్న పరిస్థితి అన్నారు. పాఠశాలల నిర్వహణకు ప్రభుత్వం ఒక సమయపాలన కేటాయిస్తే ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ప్రత్యేక తరగతుల పేరుతో అధిక సమయం నడుపుతూ విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఇలాంటి పాఠశాలలపై ఎంఈఓ తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల తరపున వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ ఎస్ యు పట్టణ,మండల అధ్యక్షులు మణికంఠ, అనిల్ కుమార్, నాయకులు పవన్, గణేష్, అశోక్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సాయి స్రవంత్ తదితరులు పాల్గొన్నారు.

## మార్రెడ్డి చేతుల మీదుగా రేషన్ షాపులు ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం జగ్గయ్య చెరువులో 20,21,22 వార్డులకు సంబంధించి రెండు రేషన్ దుకాణాలు పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసారు. 30 సంవత్సరాలుగా రేషన్ షాపులను కోసం ఎదురుచూస్తున్న ప్రజానీకానికి రేషన్ షాపులను ఏర్పాటు చేయించిన పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ కు జగ్గయ్య చెరువు ప్రజలందరూ కూడా ధన్యవాదాలు తెలియజేసారు. కూటమీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు 2 కోట్ల 40 లక్షలు వర్కులు స్టార్ట్ అయినయి అని మర్రెడ్డి శ్రీనివాసరావు తెలియజేశారు. అనంతరం 2 రేషన్ దుకాణాలు ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞత తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి,కొణిదల పవన్ కళ్యాణ్ కు,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ కు జగ్గయ్య చెరువు ప్రజలందరూ కూడా కలసి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని ఈ విధంగా తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్టర్ గోదావరి డెల్టా ఛైర్మన్ మురాలశెట్టి సునీల్,సురవరపు సురేష్, చెల్లుబోయిన సతీష్,బొజ్జ మాణిక్యాలరావు,మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వక్కపల్లి దేవి సూర్యప్రకాష్,కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ బాలిపల్లి రాంబాబు,జోగా వీర వెంకటరమణ,పిల్లా శివశంకర్,వార్డు కౌన్సిలర్స్ కావాడా పోశయ్య,బండి రవి జనసేన నాయకులు గాది కోటేశ్వరరావు,జిలకర దొరబాబు, సూరవరపు బాలు,పోలిశెట్టి శేఖర్ గౌతు రాజా,బలెం సతీషు,తేజ ఎండి.అహ్మద్,భాను, కుక్కల నాగమణి,బొజ్జ లోవరాజు,కొత్తం సుందర్,పెద్దకాపు,లచ్చుబాబు పార్టీ నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పాడ సముద్ర కోతకు గురైన ఇల్లు కూలిపోయిన బాధితులను పరామర్శించిన వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ యూ కొత్తపల్లి మండలం ఉప్పాడ తీర ప్రాంత పర్యటన మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ చేయడం జరిగింది. రాకాసి అలలతో మాయాపట్నం, సూరాడ పేట, జగ్గరాజుపేట మొత్తం కోతకు గురివ్వడమే కాకుండా ఇల్లులు సముద్రంలో పోవడం జరిగింది. ఒకరిద్దరూ పిల్లలకి కాళ్లు చేతులు కూడా ఇరిగిపోవడం జరిగింది. అసలు ఈ సముద్రపు కోత నుంచి గట్టు వేసి ప్రొటెక్షన్ చేయాలని చెప్పి మొట్టమొదటి మీటింగు 2018లో నారాచంద్రబాబు నాయుడు సమక్షంలో విపత్తుల విభాగం ప్రపోజల్ పెట్టడం జరిగింది. వైసిపి గవర్నమెంట్ వచ్చాక ఐదు సంవత్సరాలని పక్కకి పడేసి చోద్యం చూశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో గౌరవ చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఉప్పాడ మత్స్యకారులకి సముద్రపు గట్టు నిర్మాణం చేస్తామని, మాట ఇవ్వడం జరిగింది. ఇదే లోకేష్ యువగలం పాదయాత్రలో పెరుమల్లపురంలో జరిగిన మత్స్యకారుల, రైతుల మీటింగ్ లో కూడా మత్స్యకారులకు హామీ ఇవ్వడం జరిగింది. తదుపరి పిఠాపురానికి పవన్ కళ్యాణ్ కి సీట్ ఇవ్వడం, ఉప్పాడ జంక్షన్ బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ఈ సమస్యను నేను చెప్పడంతో గౌరవ పవన్ కళ్యాణ్ , నేను.. ఇరువురూ కూటమి తరుపున మత్స్యకారులకి భరోసా ఇచ్చి, ఈ గట్టు నిర్మాణం చేస్తామని తెలియజేయడం జరిగింది. అధికారులతో ఒకసారి ఉప్పాడ రావడం కూడా పవన్ కళ్యాణ్ చేసారు, నేను కూడా ఎలక్షన్ లో ప్రతి మత్స్యకారుడికి ఓటు వేయండి మీ అందరికీ అండగా ఉంటాం గట్టు నిర్మాణం చేసి బాధ్యత మాదని కూడా తెలియజేయడం జరిగింది.

కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో ఈ గట్టు నిర్మాణం గురించి కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ప్రపోజల్ పెట్టడం జరిగింది. తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి యొక్క కలయక ఈ నాయకులందరూ కూడా మేమందరం కలిసికట్టుగా మాటిచ్చాం కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనే గట్టు నిర్మాణం పూర్తవుతుంది. ఈ కార్యక్రమంలో సురాడ రాజు, మేరుగు భూషణం, అప్పన్న, అనిశెట్టి సత్యానంద రెడ్డి, రాచపల్లి సనపయ్య, సానా రాంబాబు మరియు మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.



## రోడ్లు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించండి- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

ప్రజాభూమి, జీలుగుమిల్లి



పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ని శనివారం ఏలూరు జిల్లా రోడ్లు మరియు భవనాల శాఖా అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. బర్రింకలపాడు క్యాంపు కార్యాల యంలో జరిగిన ఈ సమావేశంలో శాఖా ఎస్.ఈ కె. విజయరత్నం, ఈ.ఈ వై.వి. కృష్ణబాబూజీ, డి.ఈ సి.హెచ్. హరికృష్ణ పాల్గొన్నారు.అధికారులు ఎమ్మెల్యే కి పుష్పగుచ్ఛం అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని ఏడుమండలాల్లో రోడ్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకించి గ్రామాలను కలిపే ప్రధాన రహదారులపై మరమ్మత్తులు, పునర్నిర్మాణ పనుల గురించి చర్చ జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా తక్షణ చర్యలు చేపట్టాలి. అనుసంధాన రహదారుల అభివృద్ధికి వేగం పెంచాలి," అని అధికారులకు సూచించారు. ప్రజా అవసరాల దృష్ట్యా అవసరమైన ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

## గిరి ప్రదక్షణ చేసిన పోలవరం శాసనసభ్యులు బాలరాజు

ప్రజాభూమి, జంగారెడ్డిగూడెం



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం లోని శ్రీ గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పారిజాతగిరి ప్రదక్షిణ మార్గ ప్రారంభ కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ పాల్గొన్నారు. వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, జంగారెడ్డిగూడెం ప్రాంతంలోని ఈ ఆలయం ఎంతో చరిత్రకలిగిన పవిత్ర స్థలంగా పేరుగాంచిందని తెలిపారు. పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిన ఈ ఆలయంలో పారిజాతగిరి ప్రదక్షిణ మార్గం ప్రారంభం కావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఆలయానికి మరింత అభివృద్ధి కల్పించేందుకు తాను యత్నిస్తానని, సంబంధిత అధికారులతో పాటు మంత్రితో చర్చించి అవసరమైన నిధులను సమకూర్చేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పచ్చదనం చేయడం ప్రపంచ ప్రజల క్షేమం....

### ప్రధానోపాధ్యాయులు - ఎరప గంగాదేవి

ప్రజా భూమి, జంగారెడ్డిగూడెం



పరిశుభ్రం పచ్చదనంతో పాటు పల సాయం ఇచ్చే మొక్కలు నాటడం వల్ల పర్యావరణానికి మానవాళికి ఉపయుక్తంగా ఉంటుందని గంగాదేవి అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీనివాసపురం నందు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాలు నిమ్మితం స్కౌట్ స్కాప్ డే సందర్భంగా ఇచ్చిన కార్యక్రమంలో భాగంగా ఈరోజు పాఠశాల యందు పలురకాల మామిడి మొక్కలు బంగినపల్లి,పెద్ద రసాలు,చిన్న రసాలు, చెరుకు రసాలు, దశేరి,పునాస, కలెక్టర్, పంచదార కలశం,ఐదర్లు, పండు మామిడి ఏలూరు జిల్లా స్కౌట్స్ ట్రైనింగ్ కమిషనర్ బిరుదుగడ్డ నాగేశ్వరరావు వారి ఆధ్వర్యంలో స్కౌట్స్ విద్యార్థులతో నాటించడం జరిగినది.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈ గంగాదేవి గారు సీనియర్ ఉపాధ్యాయులు సిహెచ్ జ్యోతి బాబు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేటి దినములలో పచ్చదనం పరిశుభ్రత ఎంతో అవసరం ప్రపంచంలో చెట్లు అంతరించిపోయి ఆక్సిజన్ కొరత ఏర్పడి, తద్వారా వర్షాభావం పరిస్థితులు ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఒక్క చెట్టు నాటి పెంచినట్లైనా మనకు, దేశానికి ఎంతో ఉపయోగం అని తెలుపుతూ భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాఠశాలలో మొక్కలు నాటడం ఎంతో శుభ పరిణామం, అందుకు వారిని అభినందిస్తున్నాను అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాశరావు, వెంకట్రావు,రవీంద్రరావు లలిత, రాణి,రాధ, ఇందిరా ప్రియదర్శిని, స్రవంతి, ఖండియా,కృష్ణ, రాజు, లక్ష్మణరావు,స్వర్ణ,డ్రాయింగ్ మాస్టారు మరియు ఏలూరు జిల్లా స్కౌట్ ట్రైనింగ్ కమిషనర్ బిరుదుగడ్డ నాగేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సెల్ ఫోను వాడకంపై అవగాహన కలిగి ఉండాలి : కరస్పాండెంట్ రాంబాబు


ప్రజాభూమి, కామవరపుకోట



సెల్ ఫోను వినియోగం పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జీసస్ కరస్పాండెంట్ రాంబాబు అన్నారు. కామవరపుకోట మండలం తడికలపూడిలో స్థానిక జీసస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సెల్ ఫోన్ వాడకం వలన లాభాలు నష్టాలు తెలియజేస్తూ సెల్ ఫోన్ వాడకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అంశంపై టీచర్లు కూడా అనేకమైన విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రాంబాబు ,ప్రిన్సిపల్ యోహాను బాబు , మణికుమార్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండవసారి ఎద్దువాగు వంతెన ఎక్కిన గోదావరి వరద

ప్రజాభూమి, వేలేరుపాడు



గోదావరి వరద రోజు రోజుకి పెరుగుతూ వస్తుండడంతో శనివారం ఎద్దు వాగు వంతెనపై రెండవసారి గోదావరి వరద చేరుకుంది. దీనితో మరల ఈ వాగు అవతల గల సుమారు 20 గ్రాముల ప్రజలకు మండల కేంద్రానికి రావాలంటే పడవ ప్రయాణమే దిక్కయ్యింది. ఈ విధంగా ఇంకా ఎన్నిసార్లు ఇబ్బందులను ఎదుర్కోవాలో అన్నది ఆ గ్రామాల ప్రజలకు ప్రశ్నార్ధకంగానే మిగిలింది. తరచూ వస్తు ,తగ్గుతూ ఉండే ఈ గోదావరి వరదకు భద్రాచలం వద్ద 30 అడుగులు దాటితే ఈ పరిస్థితి నెలకొనటం యధాతథంగా మారింది. ఇదే పరిస్థితిని గత ఐదేళ్లుగా ఎదుర్కొంటున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు తమకు పోలవరం ప్రాజెక్టు కారణంగా ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్యాకేజీలు, నష్టపరిహారాలు, పునరావాసాలు కల్పిస్తే ఈ బాధలు తప్పుతాయని పేర్కొంటున్నారు. ఈ క్రింది గ్రామాల్లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చాలావరకు ప్రభుత్వం అందించిన సంగతి విధితమే అయినప్పటికీ ,మరి ఎంతోమందికి నాన్ రెసిడెన్స్ పేరుతో పెండింగ్లో పెట్టారు. అన్ని ఆధారాలు ఉన్న తమను అర్హులుగా చేర్చేందుకు దరఖాస్తులు ఇవ్వమని, ఇప్పటికీ పలుమార్లు గ్రామ సభలు పెట్టారు, దరఖాస్తులు తీసుకున్నారు. అయినా ఫలితం కనిపించడం లేదు అని వాపోతున్నారు. ఈ విధంగా గ్రామ సభలోనే కాక కెఆర్ పురం ఐటిడిఏకు, ధవలేశ్వరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ కార్యాలయానికి సైతం తమ ఆధారాలతో దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని, ఎక్కడ ఏ విధమైన పురోగతి కనిపించకపోవడంతో తామంతా అయోమయానికి గురవుతున్నామని వాపావటం నిర్వాసితులవంతయింది. తాము పడుతున్న ఈ కష్టాలు పాలకులకు, ప్రధాన అధికారులకు పట్టవా? అన్న ప్రశ్నలు ముంపు గ్రామాల ప్రజల నుంచి విరివిగా వినిపిస్తున్నాయి.

## జిల్లాలో పోలింగ్ స్టేషన్లపై విజ్ఞప్తులను పరిశీలించి నిబంధనల మేర తగిన చర్యలు తీసుకోవాలి:

### - జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి





జిల్లాలో పోలింగ్ స్టేషన్ ను మార్పు, అదనంగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లపై అందిన విజ్ఞప్తులను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల మార్పు, అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,తదితర అంశాలపై వివిధ రాజకీయపక్షాల ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ శిధిలావస్థలో ఉన్న భవనాలు, తదితర కారణాలతో పోలింగ్ స్టేషన్ల మార్పు కోసం 16, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు 123 ప్రతిపాదనలు అందాయని, వీటిని పరిశీలించి ఎన్నికల సంఘం జారీచేసిన నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మొత్తం 1744 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. ఓటర్ల జాబితా సవరణ, తదితర అంశాలపై నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే రాజకీయపక్షాల సమావేశాలకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు హాజరుకావడంలేదని రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలియజేసిన అంశంపై కలెక్టర్ స్పందిస్తూ నియోజకవర్గాల స్థాయిలో నిర్వహించే వివిధ రాజకీయ పార్టీల సమావేశాలకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు హాజరయ్యేలా ఆదేశాలు జారీ చేయాలనీ డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిరంతర ప్రక్రియ అన్నారు.జిల్లాలో మొత్తం16 లక్షల 39 వేల197 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో పురుష ఓటర్లు 7 లక్షల 99 వేల 918 మంది ఉండగా, మహిళా ఓటర్లు 8 లక్షల 39 వేల 151 మంది, ట్రాన్సజెండర్లు 128 మంది ఉన్నారన్నారు.జాబితాలో సవరణకు సంబంధించి ఫారం-6 దరఖాస్తులు 2988 అందగా2231 పరిష్కరించడం జరిగిందని, నిబంధనల మేరకు లేని 512 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందన్నారు. ఫారం-7 దరఖాస్తులు 2737 అందగా , 1831 పరిష్కరించడం జరిగిందని, నిబంధనల మేరకు లేని 710 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందన్నారు.ఫారం-8 దరఖాస్తులు 10615 అందగా , 9572 పరిష్కరించడం జరిగిందని,నిబంధనల మేరకు లేని 649 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందన్నారు.సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు,రాజకీయపక్షాల ప్రతినిధులు ఎస్.అచ్యుతబాబు,నెరుసు నెలరాజు,వి.స్టాన్లీ బాబు, ఎస్.భారతరావు,ఎస్.బి. ప్రసాద్,యు.బాలానందం, ఎం.ఫణి,టి.రామచందు, పి. ఆదిశేషు,కర్రి రామచందు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ చల్లన్న దొర పాల్గొన్నారు.

## భక్తుల గోవింద నామ స్మరణలతో పులకించిన పారిజాత గిరి ప్రదక్షణ మార్గం:

ప్రజాభూమి, జంగారెడ్డిగూడెం




గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో పారిజాత గిరి కొండ చుట్టూ నిర్మించిన ప్రదక్షణ మార్గమును శ్రీ శ్రీ శ్రీ త్రిదండిఅహోబిల రామానుజ జీయర్ స్వామి వారు ఈరోజు విశేష భక్త జన సందోహ గోవింద నామస్మరణల మధ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ మరియు ఈ గిరి ప్రదక్షణ మార్గమునకు ఆర్థిక సహకారం అందజేసిన మాజీ పార్లమెంటు సభ్యులు లైలా గ్రూప్ అధినేత గోకరాజు గంగరాజు మరియు పోలవరం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు తదితర ప్రముఖులు, గోకుల తిరుమల పారిజాత గిరి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పేరిచర్ల జగపతి రాజు మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉభయ గోదావరి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భజన మండలి సభ్యులు కోలాట భజన సభ్యులు వికాస తరంగిణి సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆలయంలో స్వామి వారిని శ్రీ శ్రీ శ్రీ అహోబిల జీయర్ స్వామి వారు, గోకరాజు గంగరాజు ,చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ కుమార్ పోలవరం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు తదితరులకు ఆలయం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ ప్రధానార్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలోవిశేష పూజా కార్యక్రమములుజరిపి నారు.వీరి అందరికీ కూడా శేష వస్త్రములు స్వామివారి ప్రసాదములతో సత్కరించారు . ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా కార్య నిర్వహణ అధికారి కలగరశ్రీనివాస్ కార్యక్రమ ఏర్పాట్లను ఆలయ అభివృద్ధి కమిటీ సహకారంతో పర్యవేక్షించారు. స్వామివారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. గిరి ప్రదక్షణ మార్గము మరియు ఆలయ ప్రాంగణం అంతా భక్తజన సందోహంతో నిండిపోయింది. ఆకాశం ముగ్గులు పట్టినప్పటికీ గిరి ప్రదక్షిణ అనుకూలించడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో ఉప్పొంగిపోయారు. గిరి ప్రదక్షణ సమయమునకు అనుకూలించటం స్వామి వారి మహిమే అని భక్తులు అనుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పాల్గొన్నారు.

## సబ్సిడీపైఆధునిక పనిముట్లు అందించడం ద్వారా రైతాంగానికి కూటమి ప్రభుత్వం అండ

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో శనివారం పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన పలువురు రైతులతో దెందులూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ "కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతులకు అన్ని విధాల అండగా నిలుస్తూ రైతు పక్షపాత ప్రభుత్వంగా పాలన కొనసాగిస్తుందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువ చేసేందుకు దెందులూరు మండలంలో 80% సబ్సిడీతో రూ.10లక్షల రూపాయల విలువైన 8 వ్యవసాయ సంబంధిత డ్రోన్ పరికరాలను కూడా రైతులకు అందించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా త్వరలోనే పామాయిల్ రైతులకు, శ్రామికులకు కూడా ఉపయోగపడే విధంగా, విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ప్లాస్టిక్ వంటి మిశ్రమాలతో తయారయ్యే ఆయిల్ పామ్ గెలల కోత పరికరాలను నూరు శాతం సబ్సిడీతో సహా అందించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. 2027డిసెంబర్ నాటికల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, పోలవరం ప్రాజెక్టు పూర్తి అవడం ద్వారా లక్షలాది ఎకరాలు సస్యశ్యామలం చేయటం ద్వారా రైతాంగానికి మరింతగా వారి అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం దోహదపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## పెద్దవాగు ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టి రైతులను ఆదుకోవాలి

### కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని కి వినతి

ప్రజాభూమి, వేలేరుపాడు



తెలంగాణ రాష్ట్రం అశ్వారావుపేట మండలంలో ఉన్నటువంటి పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టి రైతులను ఆదుకునేలాగా ప్రభుత్వాన్ని కోరాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వేలేరుపాడు సిపిఐ మండల సమితి విజ్ఞప్తి చేసింది. అశ్వారావుపేట వచ్చిన ఆయన్ను స్థానిక సిపిఐ నాయకులు శనివారం కలిసి విలీన మండలాల పరిస్థితి తెలియ జేశారు. పెద్దవాగు ప్రాజెక్టు గండిపడటం వలన వేలేరుపాడు, కుక్కునూరులోని సుమారు 13వేల ఎకరాల భూమి పంటలు పండటానికి ఆధారం లేకుండా పోయిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేపడుతూ సకాలంలో నీరు అందిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చేసేవారాని. రాష్ట్రాలు వేరు అయిన తరువాత ప్రాజెక్ట్ తెలంగాణలో ఉండటం ఆయకట్టు భూమి ఆంధ్రప్రదేశ్ లో ఉండడం వలన స్థానిక రైతులు పంటలు పండించడానికి చాలా కష్టతరమైందని తెలిపారు.గత ఏడాది వర్షాకాలంలో ఊహించని అధిక వర్షము వలన ప్రాజెక్టుకు గండిపడిందని దీంతో వేల ఎకరాల భూమి, వందల కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఆ ప్రాజెక్టు ఆయకట్టు కింద ఉన్న 3 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందేలా మరమ్మతులు పనులు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీంతో ఆంధ్రప్రదేశ్ లో దానిపై ఆధారపడి ఉన్న 13వేల ఎకరాల భూమి వర్షాధారమై పంటలకు నోచుకోలేదు. వ్యవసాయ కూలీలుగా ఉన్న మండలంలో వేల కుటుంబాలు ఉపాధి కోల్పోయాయన్నారు. ఈ విషయాలను తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు, నష్టపోయిన వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏపీ రాష్ట్ర నాయకులు ఎండి మునీర్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, వేలేరుపాడు మండల కార్యదర్శి బాడిష రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ పాల్గొన్నారు.

## 65ఏళ్ళు పైబడిన వృద్దులకు, వికలాంగులకు రేషన్ పంపిణీని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి.

### తొలిరోజు సాయంత్రానికి 20 శాతం పంపిణీ..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



జిల్లాలో 65ఏళ్ళు పైబడిన వృద్దులకు, వికలాంగులకు, మంచానికి పరిమితమైన వారికి రేషన్ షాపు డీలర్ ద్వారా రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్నిఏలూరులో శనివారం జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో మొత్తం 76,193 మంది 65 ఏళ్ల పైబడిన వృద్ధులు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు ఉన్నారని, వీరికి ప్రతినెల 26వ తేదీ నుండి ఆనెల చివరినాటికి డీలర్లు వారి ఇంటికి వెళ్లి రేషన్ సరుకులను డోర్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 26వ తేది ఉదయం పంపిణీ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 15,154 కార్డుదారులకు (19.89 శాతం) రేషన్ సరుకులు డీలరు ద్వారా డోర్ డెలివరీ చేయడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి విల్సన్, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ



భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 10 వర్ధంతి శనివారం సాయంత్రం కొత్తపేట వాగుసెంటర్ వద్ద ఉన్న శ్రీ విగ్నేష్ స్టూడియో వద్ద ఏపీజే అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు వేముల వెంకటరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తపేట సీఐ చిన కొండలరావు పాల్గొని అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్తపేట సిఐ చిన కొండలరావు మాట్లాడుతూ ప్రతియేటా అబ్దుల్ కలాం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తూ, సేవా కార్యక్రమాలను చేపడుతున్న వేముల వెంకట్రావును ఆయన అభినం దిం చారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు ఎన్.వి. రావు, ఎన్. సూర్యారావు, బిజెపి నాయకులు బి .ఎస్.కే. పట్నాయక్, సీనియర్ జర్నలిస్ట్ శేఖర్ బాబు, లైన్స్ క్లబ్ ప్రతినిధులు బాబూరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

## ముంపులో ఉన్న ఏడు మండలాలను కలిపి రంపచోడవరం జిల్లా చేయాలి.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



పోలవరం ముంపులో ఏడు మండలాలు ఉన్నాయి కనుక ఈ ఏడు మండలాలను కలిపి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జిల్లా రంపచోడవరం చేయాలని కోరుతున్నమనీ, చిన్నమట్టపల్లి పంచాయతీ సర్ప%శీ%చ్ పిట్ట రామారావు పిసా ఉప అధ్యక్షుడు కోటం జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చింతరేవుపల్లి గ్రామంవద్ద ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో వారు మాట్లాడుతూ విలీన మండలాల ప్రజలు జిల్లా కేంద్రం పాడేరు వెళ్లలి అంటే ఒక రోజు పడుతుందనీ, కనుక ఇప్పటికెన ఆలోచన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ముత్యాల మురళి, గూటాల ముత్యాల రావు, జి నవీన్ కుమార్, ఎస్ రామారావు, పి సత్య నారాయణ, పి టీంకు, కరుణాకర్, కె దుర్గ రావు, యు లక్ష్మీణరావు, ఎం దుర్గ రావు, కె రామారావు, ఎస్ విజయ్ కుమార్, పి శేఖర్, పి రాముడు, పి బజారు, ఎం వేంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పైడిపాల సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామానికి చెందిన జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు సీనియర్ టిడిపి నాయకులు పైడిపాల సత్యనారాయణ భార్య శేషయ్యమ్మ అనారోగ్యం క్షీణించడంతో ఆమెను శనివారం సాయంత్రం పలకరించి వారి భర్త పైడిపాల సత్యనారాయణ ను పరామర్శించి ఆమె ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, సర్పంచ్ సర్వసిద్ధి లక్ష్మణరావు, ముంద్రు ఎర్రబాబు, కానవరెడ్డి రామకృష్ణ, సియాదుల పెద్దకాపు, తొగరు యేసు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ఎస్సీ విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు ప్రిన్సిపల్ చంద్ర శారద

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఎలేశ్వరం లోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం లో ప్రస్తుత విద్యా సంవత్సరం కోసం 5వ తరగతి లో స్పాట్ అడ్మిషన్లు అందుబాటులో ఉన్నట్లు ప్రిన్సిపాల్ చంద్ర శారద ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సీట్లు ప్రత్యేకంగా ఎస్సి (ఎస్ సి ) కులానికి చెందిన విద్యార్థుల కు మాత్రమేనని ఆమె వెల్లడించారు.ఆసక్తి గల తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లలతో కలిసి స్కూల్ క్యాంపస్ కు ప్రత్యక్షంగా వచ్చి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు..స్పాట్ అడ్మిషన్లకు చివరి తేదీ జూలై 28 గా ప్రిన్సిపల్ వెల్లడించారు.సీట్లు పరిమిత సంఖ్యలో మాత్రమే లభ్యమవుతా యన్నారు. ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.అధిక సమాచారం మరియు అవసరమైన పత్రాల వివరాల కోసం, పని రోజులలో స్కూల్ ఆఫీస్ ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ చంద్ర శారద పేర్కొన్నారు.

## జగనన్న కాలనీలకు కనీస సౌకర్యాలు కల్పించండి

### సామాజిక ఉద్యమకారుడుపాఠం శెట్టి సూర్యచంద్ర





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.

ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు గత ప్రభుత్వం జగ్గంపేట ఏలేశ్వరం, కిర్లంపూడి, లింగంపర్తి తదితర ప్రాంతాలల్లో జగనన్న కాలనీలో యంతో మందికి ఇంటి స్థలాలు ఇచ్చారని, సుమారు 1000 మంది గృహాలు నిర్మించుకున్నారని సుమారు 500 గృహాలు నిర్మాణంలో ఉన్నాయని జగనన్న కాలనీలో గోతులు, బురద రోడ్లలో ప్రయాణించలేక, త్రాగడానికి నీళ్లు లేక కనీస వసతులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని జగనన్న కాలనీ ప్రజలు తమ సమస్యలు పాటంశెట్టి సూర్యచంద్రకు తెలిపారు.ఈ సందర్భంగా పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీలో స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మాణానికి ప్రభుత్వం సహకరించిందని రహదారి నిర్మాణం, త్రాగునీటి సదుపాయం చేయకపోవడం వల్ల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాకు సిమెంట్ రోడ్లు వస్తాయని ఎదురుచూసిన ప్రజలకు నిరాశే ఎదురైందని ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి సిమెంట్ రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారని సిమెంట్ రోడ్ల నిర్మాణానికి సమయం పట్టేలా ఉంటే ప్రజలు రాకపోకలకు వీలుగా ఉండే విధంగా కనీసం రోడ్లమీద క్వారీ డస్ట్ అయినా వేయించాలని, త్రాగునీటి సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులు, పాలకులు వచ్చి జగనన్న కాలనీలో సమస్యలు పరిశీలించి తక్షణం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని కోరారు

## కత్తిపూడి సొసైటీ అధ్యక్షుడు కృష్ణమూర్తి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు

### కూటమి నేతలతో కలిసి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

### మంత్రి,ఎమ్మెల్యేలకి గజమాల వేసి సత్కరించిన వెన్నా శివ

ప్రజా భూమి శంఖవరం,

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,శంఖవరం మండలం కత్తిపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు గాబు కృష్ణమూర్తి ప్రమాణ స్వీకారంలో రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ నాయకుడు,రాష్ట్ర టీఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ కూటమి శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విచ్చేసిన మంత్రి అచ్చెన్నాయుడుకి, ఎమ్మెల్యే సత్యప్రభకి పలువురు నాయకులు భారీ గజమాలలతో ఘనంగా సన్మానించారు.సొసైటీ అధ్యక్షుడిగా గాబు కృష్ణమూర్తి,సభ్యులగా శరణం జయబాబు,పట్టెం సత్తిబాబు బాధ్యతలు చేపట్టడంతో మంత్రి అచ్చెన్నాయుడు,ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శుభాకాంక్షలు తెలిపారు.సొసైటీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని,సొసైటీని లాభాల బాట పట్టించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన త్రిసభ్య కమిటీలకి మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీడీపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్,జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త మేడిశెట్టి బాబీ,నియోజకవర్గ సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్,మీసాల రాజు,నియోజకవర్గ పరిశీలికులు మెట్ల రమణబాబు,మండల పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు,బీజేపీ కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు,కూటమి నాయకులు గొంతిన సురేష్,కొమ్ముల కన్నబాబు,ఇళ్ల అప్పారావు, కటకంశెట్టి ప్రభాకర్,ఆనంద్ న్యూటన్,సాదనాల లక్ష్మిబాబు,కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్,బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి,బస్సా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పొంగుతున్న గోదావరి: లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు.

**అప్రమత్తమైన అధికార యంత్రాంగం.**

**భయం గుప్పిట్లో మగ్గుతున్న లోతట్టు గ్రామాల ప్రజలు.**

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





రెండు తెలుగు రాష్ట్రాల్లో అల్పపీడణ ద్రోణి ప్రభావముతో వారం రోజులుగా వర్షాలు దంచి కొడుతున్నాయి, విపరీతంగా పడుతున్న వర్షాల ప్రభావంతో గోదావరి శబరి నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. గోదావరి శబరిదుల పరివాహ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో మండలం వద్ద గోదావరి వరద ఉధృతి పెరుగుతూ వస్తుంది. పెరిగిన వరద ఉధృతి మండలం వద్ద శనివారం సాయంత్రానికి 14.21 మీటర్ల చేరుకొని ప్రవహిస్తుంది. అదేవిధంగా మండలంలో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉధృతంగా పొంగి ప్రాిస్తున్నాయి, చెరువులు అన్ని వర్షపు నీటితో నిండుకోని అలుగుల మీద నుంచి కిందకు ప్రవహిస్తున్నాయి. వీఆర్పురం చింతూరు రహదారులపై నుంచి అక్కడక్కడ వరద ఉధృతి పెరిగి రోడ్లపై నుంచి ప్రవహించడం వల్ల, రెండు మండలాలకు తాత్కాలికంగా ఒక గంట పాటు రాకపోకలు స్తంభించాయి. కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో ని వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహించటం తో పాటు, గోదావరి శబరి నదుల ఎగువ ప్రాంతాల్లో పడిన వర్షానికి గోదావరి వరద ఉధృతి క్రమేనా పెరగటం ప్రారంభించింది. పెరుగుతున్న వరద ఉధృతిని చూసి గోదావరి శబరి నదుల పరివాహంలో ఉన్న లోతట్టు గ్రామాల ప్రజలు మళ్లీ ఎక్కడ వరదలు వస్తాయా అని భయభ్రాంతులకు గురి అవుతున్నారు. కురుస్తున్న వర్షాలకు స్వల్పంగా పెరుగుతున్న గోదావరి ఉధృతిని చూసి లోతట్టు గ్రామాల ప్రజలు భయం గుప్పెట్లో మగ్గుతున్నారు. భద్రాచలం గోదావరి నది వద్ద పెరుగుతున్న వరద ఉధృతి శనివారం సాయంత్రానికి 35.40 అడుగులకు చేరుకొని ప్రవహిస్తుంది. ప్రస్తుతం గోదావరి నెమ్మదిగా మరో మూడు లేదా నాలుగు అడుగులు వరద పెరిగి రాత్రి నుండి తగ్గు ముఖము పడుతుంది అని, మరల ఆదివారం నెమ్మదిగా పెరిగి తగ్గుతుంది అని సి డబ్ల్యూ సి అధికారులు అంచనా వేస్తున్నారు.

**లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ( ఐటిడిఎ పీఓ ).**

పెరుగుతున్న వరద ఉధృతి దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భారత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమాచారం వరద తీవ్రత మరియు వర్షం తీవ్రతను బట్టి మారవచ్చు, మన చింతూరు డివిజన్ లో ప్రస్తుతం కూనవరం మండలం కొండరాజు పేట నుండి టేకులబోర్ రోడ్డు బ్లాక్ అవటం జరిగినదాని, మిగిలిన గ్రామాలలో రాకపోకలు యధావిధంగా కొనసాగుతున్నాయనీ ఆయన తెలిపారు.

**ఎస్ఐ సంతోష్ కుమార్ వరద హెచ్చరిక**

వి ఆర్ పురం మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి అధిక వర్షాల కారణంగా అన్నవరం వాగు బ్రిడ్జి వద్ద వాహనాలు దాటేటప్పుడు జాగ్రత్త వహించవలెననీ, వాగులు అధిక ప్రవాహంతో ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లో అన్నవరం బ్రిడ్జి దాటవద్దని తెలియజేయుచు న్నామనీ, అదేవిధంగా వర్షాకాల సమయంలో అధిక లోడుతో వాహనాలు నడపవద్దని ఎస్ఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజాదర్బార్ లో ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం.... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేటనియోజకవర్గంలోని ప్రజల ప్రతి సమస్య పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలువురు హాజరై వినతి పత్రాలను ఎమ్మెల్యేకు సమర్పించారు. తమ సమస్యల పరిష్కరించమని కోరారు. ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత అధికారులకు సమస్య తెలిపి సత్వరమే సక్రమ పరిష్కారం ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగామల్లేపల్లి లో తురాయి చెట్టు వద్ద నుంచి వేలిది వారి కాలవ వరకు రోడ్డు అద్వాన పరిస్థితుల్లో ఉండడంతో తక్షణమే రోడ్డు వేయించాలని మల్లేపల్లి రైతులతో కలిసి జనసేన జిల్లా కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహం ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేయగా ఆ సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ ా ట ్ల ా డ ు త ూ రా జ కీ య ా ల క తీ త ం గా గ్రామాల్లో మౌలిక వసతుల అవసరాలపై ప్రజలు ప్రజా దర్బార్లో తెలియచేయాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం, నీటి సరఫరా వంటి ప్రజా అవసరాలపై ప్రజా దర్బార్లో తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమం మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, గోకాడ రాంబాబు, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్ర రావు, కాళ్ల వెంకటేష్, నాగం వెంకటపతి, ఆయిల్ స్వామి, బిట్ర ప్రభాకర్ రావు, రామకుర్తి నాగేశ్వరరావు, నంద్యాల గోపాలం తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం పట్టణ ప్రధాన పౌరురాలు ఇంటి ముందే చెరువు ఆక్రమణలో నిర్మాణం చేస్తున్న బాధ్యత లేదా.

**.ఈ నిర్మాణంపై నగర పంచాయతీ చైర్పర్సన్ జవాబు చెప్పాలి**

**బదిరెడ్డి వర్సెస్ బొద్దిరెడ్డి**

**కొంతమంది కౌన్సిలర్లు తమ పరిధిలోని గృహ నిర్మాణాల అనుమతులకు డబ్బులు తీసుకుంటున్నారు..**

**బదిరెడ్డి గోవిందబాబు**

**అందరికీ నమస్కారం మీటింగు ముగిసింది...**

**చైర్పర్సన్ ఆలమండ సత్యవతి...**





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్మన్ అలమండ సత్యవతి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో అలమండ సత్యవతి మాట్లాడుతూ సమావేశానికి విచ్చేసిన కౌన్సిలర్లకు అధికారులకు నమస్కారం సభ ప్రారంభించండి అంటూ అధికారులకు చైర్మన్ సత్యవతి సూచించారు. అనంతరం అజెండా చదివేందుకు అధికారులు ఉపక్రమించగా కౌన్సిలర్ బదిరెడ్డి గోవిందు బాబు మాట్లాడుతూ ఏలేశ్వరం పట్టణ ప్రధాన పౌరురాలు అయినా అలమండ సత్యవతి ఇంటి ఎదురుగా మత్స్యశాఖ కి సంబంధించిన రెండు ఎకరాల 78 సెట్లలో అక్రమాలు జరిగి గృహ నిర్మాణాలు చేసుకున్నారు. అయితే అలమండ రామస్వామి అనే వ్యక్తి పట్టణ ప్రధాన పౌరులైన అలమండ సత్యవతి ఇంటి ఎదురుగానే ఆ అసామీ గృహ నిర్మాణం చేపడుతుంటే పట్టణ అధికారులు పట్టణ ప్రధాన పౌరురాలు ఎందుకు అభ్యంతరాలు పెట్టలేదని కౌన్సిలర్ అధికారులను బదిరెడ్డి గోవిందు బాబు నిలదీశారు. అయితే నగర కమిషనర్ ఏం సత్యనారాయణ మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన ఆ కట్టడంపై వచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులను చర్యలు తీసుకోమని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు ఇన్చార్జి టిపిఓ కుమార రాజాను ప్రశ్నించగా తాను ఆ గృహ నిర్మాణం చేస్తున్న వ్యక్తికి నోటీసు ఇచ్చానని తెలిపారు. అయితే పట్టణంలో గృహ నిర్మాణం జరుగుతున్న వాటిపై చర్యలు తీసుకుంటూ నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి బంధువైన రామస్వామి నిర్మాణం చేపడుతుంటే నోటీసులు ఇచ్చి ఊరుకుంటారా అని బదిరెడ్డి గోవింద్ అధికారులను నిలదీయగా తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గ్రామపంచాయతీ పరిధిలో గాని నగర పంచాయతీ పరిధిలో గాని అలాగే పట్టణాల్లో కొని 120 గజాల నుండి 150 గజాల లోగా పేదవాళ్ళు ఎవరైనా గృహ నిర్మాణం చేపడితే ఆయా కార్యాలయంలో ఒక్క రూపాయి జమ చేసి నిర్మాణం చేపట్టుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిందని ఈ సందర్భంగా వెల్లడించారు. అయితే పట్టణ ప్రధాన పౌరురాలు అయినా చైర్మన్ అలమండ సత్యవతి ఇంటి ఎదురుగానే మత్స్యశాఖ భూమిని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారని దీనిపై కౌన్సిల్ సభ్యులు అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేయాలని బదిరెడ్డి గోవిందు ప్రశ్నించారు. దీనిపై స్పందించిన తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రొసీడింగ్స్ చేయాలని చట్టం ఏం చెబితే అదే చేయాలని అధికారులకు సూచించారు. దీనికి సహించని బదిరెడ్డి గోవిందు మాట్లాడుతూ అయితే అధికారులు అక్రమ కట్టడాలపై నోటీసులు ఇచ్చుకుంటే నోటీసులు స్వీకరించిన గృహ యజమానులు లేదా షాపు యజమానులు కోర్టుకెళ్లి స్టైల్ తెచ్చుకుంటారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా కొంతమంది కౌన్సిలర్లు వారి పరిధిలో ఎవరైనా గృహ నిర్మాణాలు చేసుకుంటే డబ్బులు వసూలు చేసుకుంటున్నారని నేను నా తల్లి ఉన్నవార్డులో మాత్రం ఏ ఒక్కరి నుండి పైసా తీసుకోలేదని ఆరోపించారు. దీంతో కౌన్సిలర్ కోణాల వెంకటరమణ స్పందిస్తూ మీరిద్దరూ తీసుకోకపోతే మిగతా వాళ్ళందరూ తీసుకుంటున్నారా అని ప్రశ్నించారు. దీంతో బదిరెడ్డి గోవింద్ బాబు పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బోదిరెడ్డి గోపాలకృష్ణ, కోడాల వెంకట రమణ అభ్యంతరం వ్యక్తం చేస్తూ మా వార్డులో మేము కూడా ఎవరి దగ్గర పైసా పుచ్చుకోలేదని ఇప్పుడే కాదు గతం లోను ప్రజా ప్రతినిధిగా ఉన్నాను గానీ మరో అయిదు పది సంవత్సరాల పోయిన తర్వాత కూడా నేను ఎవరి దగ్గరైనా రూపాయి తీసుకున్నట్లు నిరూపించుకోవచ్చని ఆయన సవాలు ఇస్తున్నారు. అయితే బదిరెడ్డి గోవింద్ బాబు మాట్లాడుతూ ఎవరెవరు ఎంతెంత తీసుకున్నారు నా దగ్గర లిస్టు ఉంది ఇప్పుడు తీసుకురాలేదు గాని వచ్చే సమావేశంలో నేను తీసుకువచ్చి అందరి ముందు ఉంచుతానన్నారు.

తనకు పట్టణ పౌరుడు ఒక ఆయన ఒక రిజిస్టర్ పోస్టులో ఏలేశ్వరం పట్టణ చైర్మన్ ప్రథమ పౌరురాలు ఇంటి ఎదురుకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఫిర్యాదు చేశాడని గృహ నిర్మాణం చేస్తున్నారు మీరు ప్రజాప్రతినిలా లేకపోతే మరి ఏంటని ప్రశ్నిస్తూ బూతులతో లేఖ ని పోస్ట్ లో పంపించారని తాను ఈ విషయంపై స్పందిస్తూ కౌన్సిలర్ల సమావేశంలో ఈ విషయంపై చర్చిస్తానని ఆ వ్యక్తికి వెల్లడించడం జరిగిందని బదిరెడ్డి గోవిందుబాబు సభ ముఖంగా అందరికీ చెప్పారు. అంతేకాక ఆ లేఖను ఇంటి నుండి రప్పించి సమావేశంలో ఈ లేఖలో వచ్చిన సమాచారాన్ని చదవమంటారా అని ప్రశ్నించారు. దీంతో సభ్యులందరూ మౌనంగా ఉండటంతో ఆ సబ్జెక్టును పక్కనపెట్టారు. గత సమావేశంలో పట్టణంలో జరిగిన వివిధ అభివృద్ధి పనులపై బిల్లులను సభ ఆమోదించి మామ అనిపించారు. ఆఖరిగా నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి సభ ముగిసింది అందరికీ నమస్కారం అని తెలిపి సభ నుండి బయటకు వెళ్లారు దీంతో సభ్యులంతా లేచి ఎవరితోనో వాళ్లు వెళ్లిపోయారు కాగా పట్టణంలో అనేక సమస్యలతో ప్రజలు అల్లాడిపోతున్న ప్రజాప్రతినిధులకు బాధ్యత లేకుండా వారికి వచ్చిన సబ్జెక్టులు సభ ముందు వచ్చి వాగ్వివాదాలు పడి ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తూ అటు అధికారులు ఇటు కౌన్సిలర్లు మధ్యలో చైర్పర్సన్ చేతులు తెలుపుకుంటూ ఎవరి తావున వాళ్లు వెళ్లడం ఏమిటది ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పట్టణంలో పారిశుధ్యం పడక వేస్తున్న ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిల్వ ఉండే ప్రమాదాలకు లోనై ప్రజలు చనిపోతున్న తూతూ మంత్రంగా నిర్మించిన డ్రైనల్లోకి వర్షపు నీరు చేరకుండా ఉన్న లోతట్టు ప్రాంతాలు ఇటీవల కురిసిన వర్షపు నీటితో నిండి ప్రజలు అసౌకర్యానికి గురవుతున్న పట్టణంలో ప్రతి వీధి వీధిలో ఉన్న వీధి కులాయిలకు మరవంతులు చేయకుండా వాటికి టాప్ లు బిగించకుండా మంచినీళ్లు వృధాగా పోతున్న ఏ ఒక్కరూ చర్యలు చేపట్టకపోవడం వాటిపై దృష్టి సారించకపోవడం విడ్డూరం. ఇప్పటికైనా వచ్చే సమావేశంలో ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు వారి వారి వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకొని కౌన్సిల్ సమావేశంలో అధికారుల పనితీరుపై నెగ్గుతేర్చాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యుత్ స్థంభాన్ని తాకిన స్కూల్ బస్ తృటిలో తప్పిన పెనుప్రమాదం

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లామలికిపురం అప్పన రాములంక లో సుమారు 40 మంది విద్యార్థులతో ప్రయాణిస్తున్న స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కి అతి సమీపంగా తాకింది. వెంటనే విద్యుత్ నిలిపి వేయడంతో పెను ప్రమాదం తప్పిందిఎ పి 39 డబ్ల్యు సి 9782 నెంబర్ గల స్కూల్ బస్సు కరెంటు ట్రాన్స్ఫర్ కి అతి సమీపంగా వెళ్లి స్థంభం కుచేరి నిలిచి పోయింది .అప్రమత్తమైన విద్యుత్తు శాఖ సిబ్బంది వెంటనే పవర్ ఆఫ్ చేయడం తో పెను ప్రమాదం తప్పింది. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తున్న స్కూల్ వ్యాన్ డ్రైవర్ను స్కూల్ యాజమాన్యాన్ని అదుపులోకి తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.స్కూల్ బస్సులకి పేరు లేక పోవడం గమనార్హం. పాటశాల పేరు లేకుండా బస్సులు నడుపుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొనక పోవడం శోచనీయమని విద్యార్థుతల్లి దండ్రులు వాపోతున్నారు. బస్సులో ప్రయాణం చేస్తున్న విద్యార్థులు నారాయణ స్కూల్ కు చెందిన వారుగా సమాచారం. అధికారులు వెంటనే స్పందించి స్కూలు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఎయిటెడ్ పాటశాలల మూడు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ గా విద్యానిధి నాయుడు

ప్రజాభూమి అమలాపురం



ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ ఆన్ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల మేనేజ్ మెంట్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పు, ఉమ్మడి పశ్చిమ, ఉమ్మడి కృష్ణా జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ గా పట్టణంలోని విద్యానిధి విద్యాసంస్థల చైర్మన్ ఎ బి నాయుడు నియమితులయ్యారు. రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఐ జె రమణాజీ ఈ మేరకు నియామక ఉత్తర్వులు ఆయనకు అందజేశారు. మూడు ఉమ్మడి జిల్లాలలోని అన్ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో సంస్థాగతంగా పాలనా పరంగ విద్యా పరంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఆయా విశ్వవిద్యాలయాల పరిధిలో కృషి చేయగలనని నాయుడు పేర్కొన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా రానున్న కాలంలో డిగ్రీ స్థాయిలో వివిధ కొత్త కోర్సుల ప్రారంభానికి ప్రాతినిధ్యం చేయగలనన్నారు. నాయుడు నియామకం పట్ల రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శిజి రాజ్ కుమార్ చౌదరి, నన్నయ విశ్వవిద్యాలయ పరిధి అధ్యక్షులు ఎండి హబీత్ భాషా, కార్యదర్శి ఎన్కనకయ్య నాగబాబు ప్రిన్సిపాల్స్ బి సుబ్బారాయుడు బి సుధీర్ బాబు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## దాడి కేసు లో మరో ఇద్దరు అరెస్ట్

ప్రజా భూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాలోఅయినవిల్లి మండలం వెలు లపల్లి గ్రామానికి చెందిన దోనీపాటి మహేష్ కుమార్ పై దాడి కేసుకు సంబంధించి మరో ఇద్దరు నిందితులను శనివారం అరెస్టు చేసినట్లు అమలాపురం డిఎస్పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు. అమలాపురం పట్టణం అశోక్ నగర్ కు చెందిన మల్లాడి సుదర్శన్ ను. అల్లవరం మండలం కోడూరుపాడు గ్రామానికి చెందిన తోట వెంకట నాగరాజును అరెస్టు చేశారు వీరుపై ఎస్సీ ఎస్టీ ఫోక్సు యాక్ట్ 1989 చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగినట్లు డిఎస్పీ తెలిపారు. వీరు వద్ద నుండి ఒక మోటార్ బైక్. మూడు సెల్ ఫోన్లు. మహేష్ వద్ద తీసుకున్న ఒక ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే యుల్లమెల్లి విజయ్. ఉరదల బాలరాజు. యర్ర కృష్ణలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని కేసు దర్యాప్తు అధికారి.డీఎస్పీ తెలిపారు.

## సుపరిపాలన తొలి అడుగు లో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు..

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



కాకినాడ జిల్లా జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం వేలంపేట లో 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆయనతో పాటు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ , టీడీపీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ , కార్యకర్తలు హాజరయ్యారు.ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయ్యిందన్నారు.

ఈ ఏడాదిలో సాధించిన విజయాలు, ప్రజలకు చేసిన సర్వీస్, రాష్ట్రానికి జరిగిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు అందుకే సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తోందని మంత్రి అచ్చయ్య నాయుడు వ్యాఖ్యానించారు.దీనికి సంబంధించిన కార్యచరణ రూపొందించేందుకు ఇవాళ సాయంత్రం కీలక సమావేశం ఏర్పాటు చేసామని మంత్రి చెప్పారు

## రాష్ట్ర అధ్యక్షుల పర్యటన విజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్షులు జి.యం.శేఖర్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ఈ నెల 31వ తేదీ (బుధవారం) న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి. యన్. మాధవ్, సత్యసాయి జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా,ఆ పర్యటనను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా బీజేపీ అధ్యక్షులు జి.యం.శేఖర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయంలో శనివారం శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల అధ్యక్షులు, ప్రముఖ బీజేపీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు జి.యం.శేఖర్ మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్ తొలిసారిగా జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, ఆయనకు ఘన స్వాగతం పలికేలా బీజేపీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ముందంజ వేయాలి.రాష్ట్ర స్థాయిలో పార్టీ మార్గదర్శకత్వాన్ని అందిస్తున్న మన అధ్యక్షుల పర్యటన ద్వారా జిల్లా రాజకీయాలకు నూతన ఊపిరి అందనుంది.ఈ పర్యటన బీజేపీ కార్యకర్తల ఐక్యత, శ్రద్ధను చాటిచెప్పేలా ఉండాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ కుమార్,జన సమీకరణ ఇంచార్జ్ సుదర్శన్,ఉత్తమ్ రెడ్డి,జిల్లా ప్రధాన సాకే ఓబిలేసు, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు జింకా రామాంజినేయులు,రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్,తాడిమర్రి మండల అధ్యక్షుడు రాము,ముదిగుబ్బ మండల అధ్యక్షుడు అంజన్ రెడ్డి,ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్,మైనార్టీ నాయకులు నబి రసూల్,జమీర్, బిజెపి నాయకులు గిర్రాజు నగేష్, పోతుకుంట రాజు, భక్తవత్సల నాయుడు, నాగభూషణ, మల్లికార్జున, గొట్టూరు అనిల్, చంద్రమౌళి, బండ్లపల్లి రాజు, నారప్ప,ఓం ప్రకాష్, చెన్నా ఆదినారాయణ పోరాళ్ల మహాలక్ష్మి, శారదమ్మ, విజయమ్మ, మంజుల,పాల్గొన్నారు.



## బెల్టు షాపులకు ఏ విధమైన ఆస్కారం లేకుండా ఎక్సైజ్ సిబ్బంది పర్యవేక్షించాలి

### - కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



ప్రభుత్వం నిర్దేశించిన లైసె న్సులు జారీ చేసి మద్యం దుకాణాలు ద్వారానే మద్యం విక్రయాలు నిర్వహిం చాలని, బెల్టు షాపులకు ఏ విధమైన ఆస్కారం లేకుండా ఎక్సైజ్ సిబ్బంది పటిష్ట పర్య వేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్లతో సమా వేశం నిర్వహించి జిల్లాలో మద్యం విక్రయాల పై సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న ఆరు సర్కిల్లో 146 మద్యం షాపులు పది బార్లు ఒక టూరి జం రెస్టారెంట్ బార్ ఉన్నాయ న్నారు. సమయపాలన పాటించడంతోపాటు అక్రమ మద్యం కల్తీ మద్యం విక్రయాలు రవాణాలు జర గకుండా నిరోధించాలన్నారు. మాదక ద్రవ్యాలు ఆల్క హాల్ కలిగిన మందులకు సంబంధిం చిన చట్టాలను పటిష్టంగా అమలు చేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాల న్నారు అక్రమ మద్యం ఉత్పత్తి, రవా ణాను నిరోధించి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు అక్రమ మద్యం నాటు సారా తయారీ దారులపై ప్రత్యేక దృష్టి సారించి నియం త్రణ చర్యలను బలోపేతం చేయాలన్నారు. షాపు వద్ద కొనుగోలు చేసి నేరుగా తీసుకునే చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల ప్రజానీకానికి ఎటువంటి అసౌకర్యం కలగ కుండా చూడాలన్నారు మద్యం అమ్మకాలకు అవసరమైన లైసెన్సులను జారీ చేస్తూ మద్యం దుకాణాలు లైసెన్సు షరతులను నిబంధనలను పాటిస్తున్నాయో లేదో తరచుగా తనిఖీలు చేపట్టాలన్నారు. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే పన్నులను వసూ లు చేస్తూకల్తీమద్యం, అక్రమ మద్యం రవాణా అమ్మకాలను పూర్తిగా అరికట్టాలన్నారు మద్యం అమ్మకాల సమయాలు, ధరలు, విక్రయ పద్ధతులు వంటి వాటిని పర్యవేక్షించాల న్నారు ప్రభుత్వం నిర్ణయించిన. ఎం ఆర్ పి ధరలకు మించి అమ్మకుండా చూడాల న్నా రు దేవాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి సున్నితమైన ప్రాంతాలకు దగ్గరలో మద్యం దుకాణా లు ఉండకూడదనే నిబం ధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. విజిలెన్స్ అండ్ స్క్వాడ్ తని ఖీలు నిర్వహిస్తూ నిబంధ నలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకో వాలన్నారు నవోదయం 2.0 కార్యాచరణను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచే స్తున్నట్లు ఎక్సైజ్ సూపర్ ఇంటెండెంట్ ప్రసాద్ తెలిపారు. కొమరగిరి పట్ట ణంలో ఇటీవల లూజ్ మద్యం విక్రయాలు పై ఒక కేసును నమోదు చేసి విచా తెలిపారుఈ కార్యక్రమంలో ఆరుగురు సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఒక స్క్వాడ్ ఇన్స్పెక్ట ర్ ఎస్సైలు పాల్గొన్నారు.

## ఆర్ టిసి సేవల లో ప్రజా సంతృప్తి స్థాయి మెరుగు పర్చాలి: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సుపరి పాలన దిశగా ప్రజా సంతృప్తి స్థాయి లను నిత్యం ఐవిఆర్ఎస్ ద్వారా పరిశీలిస్తోందని ఆ దిశగా ఆర్టీసీ సేవలలో ప్రజా సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాల్సిన ఆవశ్య కత ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆర్టీసీ అధికారులను ఆదే శించారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లాలోని నాలుగు డిపోల మేనేజర్లతో సమావేశం నిర్వహించి (పబ్లిక్ పాజిటివ్ పెర్సెప్షన్) ప్రజా సంతృప్తి స్థాయిల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణి కుల సౌకర్యార్థం బస్టాండ్ లో బస్సుల రాకపోకల సమ యాల పట్టికలను ప్రదర్శిం చాలని, ప్రయాణికులకు మరుగుదొడ్లు వసతులు పరిపూర్ణంగా కల్పించాలని, త్రాగునీటి ఏర్పాట్లు చేపట్టాలని, సమాచార కేంద్రం వద్ద బస్సుల రాక పోకలు రిజర్వేషన్ టిక్కెట్లు బుకింగ్ తదితర పూర్తి సమాచారం ప్రయాణికులకు అం దించాలన్నారు. ప్రయాణి కులకు ఎటువంటి అసౌ కర్యం కలుగకుండా అన్ని దశల యందు సేవలను సక్రమంగా అందించాలని లేనిపక్షంలో ఐవీఆర్ఎస్ ప్రతిస్పందనల ద్వారా ప్రతికూల సమాచారం ప్రభు త్వానికి వెళుతుందని ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలకు ఉపక్ర మిస్తుందని అటువంటి పరిస్థితులు రాకుండా సిబ్బంది అప్రమత్తంగా సేవలు అందించాలని సూచించారు. డ్రైవర్లు కండక్టర్లు ప్రయాణికులు కోరిన అవసరాలకు స్పం దించేలా చర్యలు తీసుకోవాలన్నారు ప్రయాణికుల సంరక్షణ దృష్ట్యా డ్రైవర్లకు నిర్దేశిత కాలవ్యవధులలో హెల్త్ చెకప్ లు నిర్వహించి సుఖవంతమైన ప్రయాణా నికి మార్గం సుగమం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్లు అమలా పురం సిహెచ్ ఎస్ ఎన్ మూర్తి, రామచంద్రపురం పి భాస్కరరావు, రావులపాలెం దానమ్మ అసిస్టెంట్ మేనేజ ర్లు జి ఆర్ ఎల్ దేవి ప్రతిమ కుమారి, నారాయణ అప్పా రావు వరహాల బాబు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం అసంఘటిత కార్మికులకు ఈ శ్రమ గుర్తింపు కార్డులు 12వ అదనపు జిల్లా జడ్జి ఎం శ్రీహరి పంపిణీ చేశారు.కోర్టుల ఆవరణలో అసంఘటిత కార్మికులకు లేబర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో నియోజకవర్గంలో గల అసంఘటిత కార్మికులుగా నమోదు చేయించుకున్న వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు కార్డు వల్ల జరుగు ఉపయోగాలు,భీమా రక్షణ, ఆర్థిక భరోసా తదితర విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం కొత్తగా అసంఘటిత కార్మికుల గుర్తింపు కార్డుల కోసం నమోదు ప్రక్రియ కొనసాగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి యం బాబు,లేబర్ ఆఫీసర్ సతీష్ కుమార్, బార్



అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, జిల్లా కోర్టు ఏపీపీ బత్తిన లక్ష్మణ దొర ,న్యాయవాదులు ఎస్ఎం అలీ, కొంజర్ల అప్పారావు, రమేష్ బాబు, సత్యవేణి, కొంగు నూకరాజు తదితర కార్మికులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నగర సమగ్రాభివృద్ధిలో ఎన్ఆర్వీలు భాగస్వాములుకండి

- ప్రత్యేక ప్రణాళికలతో విజయవాడ అభివృద్ధికి కృషిచేస్తున్నాం
- పేదలను పైకి తెచ్చేందుకే వినూత్నంగా పీ4 అమలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్ వే నగరమైన విజయవాడ సమగ్రాభివృద్ధిలో ఎన్ఆర్వీలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.శనివారం కలెక్టరేట్లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఎన్ఆర్వీలతో పాటు పీబీ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ అలుమ్ని అసోసియేషన్ ప్రతినిధులతో విజయవాడ నగర అభివృద్ధి, పీ4 విధానంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య, పర్యాటక కేంద్రంగా విరాజిల్లిన విజయవాడకు కొత్త వైభవం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని.. గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా వైబ్రెంట్ విజయవాడకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కనకదుర్గమ్మ ఆలయం, ప్రకృతి సోయగాల కృష్ణానదీతీరం, భవానీ ద్వీపం తదితరాలతో పాటు ఎన్నో చారిత్రక, వారసత్వ సంపదకు నెలవుగా ఉన్న విజయవాడ అభివృద్ధికి అందరి సలహాలు సూచనలతో ముందుకెళ్తున్నామన్నారు. ఈ క్రమంలోనే వివిధ భాగస్వామ్య పక్షాలతో నిరంతరం సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నగరానికి ఓ బ్రాండ్ తీసుకొచ్చేలా కృషిచేస్తున్నామని.. బ్రాండ్ టైటిల్, ట్యాగ్లైన్ కోసం ఇప్పటికే ఔత్సాహికుల నుంచి ఎంట్రీలు ఆహ్వానించామన్నారు. నగరం ఎంటర్ప్రెన్యూర్స్కు నిలయమని.. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను పెద్దఎత్తున ప్రోత్సహించేందుకు కృషిచేస్తున్నామని.. ముఖ్యంగా సేవారంగంలో వృద్ధికి పుష్కల అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతో నైపుణ్యాల వృద్ధికి, ఉపాధి సృష్టికి, ఉద్యోగాల కల్పనపై ప్రత్యేకంగా దృష్టిసారించామన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజల ఆరోగ్య భద్రత లక్ష్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్టంగా అమలుచేస్తున్నామని.. క్లీన్ ఎయిర్ ప్రాజెక్టులను కూడా చేపట్టినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.మార్గదర్శులుగా ముందుకు రావాలి:2029 నాటికి పేదరికాన్ని సమాజం నుంచి దూరం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా పీ4 విధానాన్ని తెచ్చినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమాజంలో పైనున్న పది శాతం మంది సమాజంలోని అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు పీ4 విధానాన్ని తీసుకురావడం జరిగిందని.. జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించామని.. ఇప్పటికే 3,897 మంది మార్గదర్శులుగా ముందుకొచ్చారని, 30,617 కుటుంబాలను దత్తత తీసుకున్నారన్నారు. దీనిపై స్పందించిన ఎన్నార్వీలు, అలుమ్ని అసోసియేషన్ ప్రతినిధులు తమ జీవితాలకు మార్గం చూపిన విజయవాడ అభివృద్ధితో పాటు పీ4 విధానంలో భాగమవుతామని పేర్కొన్నారు. ఎన్ఆర్వీలు పి.సురేష్, వై.మణిధర్, హర్షసాయితో పాటు పీబీ సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ప్రతినిధులు స్వరూప్, ఎ.ప్రశాంత్ చౌదరి, జీఎస్సీ బోస్, సుమబిందు అట్లూరి పాల్గొన్నారు.

## కసాపురం దేవస్థానంలో కన్నుల పండువు గా ప్రారంభం అయిన శ్రావణమాస ఉత్సవాలు

ప్రజాభూమి,గుంతకల్లు ప్రతినిధి:

మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం నుంచి శ్రావణ మాస ఉత్సవాలు కన్నుల పండువుగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రావణమాసం పురస్కరించుకొని ఈ మాసంలో మొదటి శనివారం ప్రత్యేక ఉత్సవాలు మొదలయ్యాయి. ఇందులో భాగంగా 26వ తేదీ ఒకటవ శనివారం శ్రావణ శుద్ధ విదియ నాడు ఆలయ ప్రాకారం వెలుపల శ్రీ సీతారామచంద్ర సహిత శ్రీ ఆంజనేయ స్వామి వార్ల శేష వాహనోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అలాగే 29 వ తేదీ శ్రావణ శుద్ధ పంచమి నాడు 1వ మంగళవారం ఆలయ ప్రాకారం లోపల శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల సహిత శ్రీ ఆంజనేయ స్వామి వార్ల వెండి రథోత్సవం, ఆగస్టు 2వ తేదీ శ్రావణ శుద్ధ అష్టమి నాడు హనుమద్ వాహనోత్సవం, 5వ తేదీ రెండో మంగళవారం శ్రావణ శుద్ధ ఏకాదశి నాడు వెండి రథోత్సవం, 9వ తేదీ మూడవ శనివారం శ్రావణ పూర్ణిమ/జంధ్యాల పూర్ణిమనాడు గజవాహన ఉత్సవం, 12వ తేదీ మూడవ మంగళవారం శ్రావణ బహుళ తదియనాడు వెండి రథోత్సవం, 16వ తేదీ శ్రావణ బహుళ అష్టమి నాలుగో శనివారం నాడు గరుడ వాహనోత్సవం,19వ తేదీ శ్రావణ బహుళ ఏకాదశి నాలుగవ మంగళవారం వెండి రథోత్సవం, 23వ తేదీ శ్రావణ బహుళ అమావాస్య ఐదవ శనివారం నాడు ఒంటె వాహనోత్సవం ఉంటుంది. శ్రావణమాసంలో ఉత్సవాలు జరిగే ప్రతి మంగళ, శనివారాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఉచిత దర్శనంతో పాటు ప్రత్యేక దర్శనానికి వచ్చే భక్తుల కోసం విడిదినాల్లో రోజువారీ కౌంటరు కాకుండా అదనంగా మరో మూడు కౌంటర్లను ఏర్పాటు చేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న లడ్డు కౌంటరుకు అదనంగా మరో మూడు అదనపు కౌంటర్లను కూడా ఏర్పాటు చేశారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్న సమయంలో నిత్యాన్నదానం ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా శ్రావణమాసంలో ప్రతి మంగళ, శనివారాల్లో ఆలయంలో ప్రదక్షిణలు చేయడం నిలుపుదల చేశారు. అలాగే శ్రావణమాసంలో ప్రతి మంగళ శనివారాల్లో అన్న ప్రసాదం, ఉచిత ప్రసాద వితరణ చేసేందుకు గాను దాతలు దేవస్థాన కార్యాలయంలో సంప్రదించి ధన,వస్తు రూపేనా విరాళాలు సమర్పించాల్సిందిగా దేవస్థాన అనువంశిక ధర్మకర్త కె.సుగుణమ్మ, దేవస్థాన ఉప కమిషనర్ (డిసి), కార్యనిర్వహణ అధికారి (ఈసీ) కె.వాణి విజ్ఞప్తి చేశారు.



## పోరుమామిళ్లలో ఘనంగా కార్గిల్ విజయ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మాజీ సైనికుల కార్యాలయంలో శనివారం కార్గిల్ విజయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎయిర్ మాన్ సి.బి.ఆర్ ప్రసాద్, ఎన్.ఎక్స్.సి.సి చైర్మన్ లింగాల జగన్ రెడ్డి, కర్నల్ రాంబాబు, కర్నల్ రవి, భక్తవత్సల రెడ్డి జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్, మేజర్ కార్తీక్, కెప్టెన్ రాముడు, కెప్టెన్ వెంకటయ్యలు పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండా వందనం, అమర వీరుల స్తూపానికి రిత్ ప్రెడ్ నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్గిల్ విజయ దివాస్ గురించి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ కార్గిల్ విజయ దినోత్సవ వేడుకలు పోరుమామిళ్లలో జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. ఎందరో సైనికులు దేశం కోసం అశువులు భాషారని వారందరినీ స్మరించుకుంటూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి ఒక చోటికి ఏర్పడి ఇంతటి ఘన సమావేశం జరుపుకోవడం మన అందరి అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు వారి సతీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాయు పుత్రునికి ప్రత్యేక పూజలు: ఆలయాలలో అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల



శ్రావణమాసం మొదటి శనివారం పురస్కరించుకొని పట్టణంలోని తూర్పు ఆంజనేయస్వామి దేవాల యం ,శ్రీశ్రీశ్రీ పడమటి ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం , కోతి సమాధి, నూతన ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి దేవాలయా లు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ అర్చకులు వడమాల,సింధూర అర్చన,పూల మాల లతో స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం, వాయుపుత్ర నమో నమః అంటూ భక్తులు స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించి తీర్థ ప్రసాదాలను అందుకు న్నారు. ఆంజనేయస్వామి ఆలయాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రమాదం సంభవించక ముందే స్పందించిన వైకాపా నాయకులు కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు

ప్రజాభూమి, పులివెందుల



పెను ప్రమాదం సంభవించక ముందే వైకాపా నాయ కులు స్పందించి నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయించారు.స్థానిక ఎర్రగుడిపల్లి లో కౌన్సిలర్ పురుషోత్తం డానియల్, కో ఆప్షన్ మెంబ ర్ దాసరి చంద్రమౌళి వార్డు పర్యటన లో భాగంగా పడిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం గురించి మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి ,చైర్మన్ వరప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా వారు విద్యుత్ అధికారులతో మాట్లాడి పాత స్తంభం స్థానం లో కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాల ని కోరగా విద్యుత్ అధికారులు వచ్చి పాత విద్యు త్ స్తంభాన్ని తొలగించి కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయించారు ఈ సందర్భంగా విద్యుత్ స్తంభం మార్పుకు కృషిచేసిన వైఎస్ మనోహర్ రెడ్డి ,వరప్రసాద్ ,కౌన్సిలర్ పురుషోత్తం ,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి లకు స్థానిక వార్డ్ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మానవ జీవితంలో రక్త గ్రూప్ నిర్ధారణ అతి ముఖ్యమైనది


ప్రజాభూమి, పులివెందుల




మానవ జీవితంలో రక్తగ్రూప్ నిర్ధారణ అతి ముఖ్య మైనది అని కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ గణేష్ పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి,ఎన్ ఎస్ ఎస్ విభాగం సంయు క్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రక్తగ్రూప్ నిర్ధారణ కార్యక్రమాన్ని కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సి పల్ గణేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు ప్రారంభించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఏదైనా ప్రమాదంలో గాని, అత్యవసర శస్త్రచికిత్స, ప్రసవం లాంటి సమయాలలో రక్తదానం చేసేందుకు సిద్ధం గా ఉండాలన్న లేదా ఏదైనా ప్రమాదాలలో అత్యవస రం లో రక్తం అవసరం అయినా ముందుగా రక్త గ్రూప్ తెలిసి ఉంటే ఆయా సమయాలలో ఉపయో గ పడుతుంది అని కావున ప్రతి ఒక్కరు రక్త గ్రూప్ నిర్ధారణ చేయించుకుని వీలైనంత వరకు ఏ సమయంలో అయినా సరే రక్తదానం చేసేందుకు సిద్ధం గా ఉండాలని ఆయన విద్యార్థుకు సూచించారు. రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు చేసిన వారు బాకరాపురం పట్టణ ప్రాథమిక వైద్యాశాల, కోవరం గుంట పల్లి ప్రాథమిక వైద్యశాల రామతులశమ్మ ఆసుపత్రి,బాలు క్లీనికల్ ల్యాబ్ ల ల్యాబ్ టెక్నీషి యన్ లు సురేష్,శ్రావణి,జాన్, బలరాం, నరేష్ లు దాదాపు 360 మందికి రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు చేసి వారి వారి రక్తం గ్రూప్ వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ నాగేంద్రమ్మ, అనిత అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## 27 నుండి తొలి అడుగు సారథ్యం పేరుతో రాష్ట్ర పర్యటన


ప్రజాభూమి ఒంటిమిట్ట



ఒంటిమిట్ట లోని బిజెపి కార్యాలయంలో శనివారం నాడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈనెల 27 నుండి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ పర్యటన సారథ్యం పేరుతో తొలి గడప కడప నుండి ప్రారంభమవుతుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిద్భారత్ లక్ష్యం కోసం సారదులుగా కార్యకర్తలను తీర్చిదిద్దేందుకు ఈ పర్యటన ఉంటుందని అలాగే ప్రతి గడపకు బిజెపి జెండాను మరియు అజెండాను తీసుకుపోయే కార్యక్రమం కార్యకర్తలను కారుణ్యముకులను చేయడానికి ఈ పర్యటన ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు రోజుకు ఒక జిల్లా చొప్పున పూర్తిస్థాయి పర్యటన చేస్తున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు భాను ప్రకాష్ రాజు బిజెపి మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు ఒంటిమిట్ట చెరువు అధ్యక్షులు గంగిరెడ్డి బిజెపి నాయకులు వెంకటసుబ్బారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి ని దర్శించుకున్న సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు

ప్రజాభూమి, వేంపల్లె



శ్రావణ మాసం సందర్భంగా వేంపల్లె పట్టణంలోని పాపాఘ్ని నది ఆవతల ఎద్దుల కొండ పైన ఉన్న శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి వారిని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామికి మరియు 5 శ్రావణ శనివారాలకు స్వామి అమ్మవార్ల పూల అలంకరణల కోసం 90 వేలు వితరణగా సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు అందజేశారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కడప జిల్లా పర్యటన విజయవంతం చేయాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు.

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఈనెల 27వ ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కడప జిల్లాకు వస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు తెలిపాడు. ఈ సందర్భంగా వుట్టీ శ్రీనివాసులు మాట్లాడుతూ పివిఎన్ మాధవ్ క్షేత్రస్థాయిలో పర్యటన చేసి ఆంధ్ర ప్రదేశ్ లో బిజెపి అధికారం అనే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించాడన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క జిల్లా పర్యటనలో భాగంగా మొట్టమొదటగా కడప జిల్లా నుండి ప్రారంభిస్తున్నారు. మాధవ్ శనివారం రాత్రి కడప నగరానికి చేరుకొని ఉదయాన్నే జిల్లా పార్టీ షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ఉదయం 10 గంటలకు కడప నగరంలోని వై జంక్షన్ నుండి ర్యాలీగా బయలుదేరి వయా అప్సర థియేటర్ మీదుగా రాజంపేట రోడ్డులోని ఆదిత్య కల్యాణ మండపం వరకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం అశేష జనవాహిని, కార్యకర్తలతో కలిసి పాదయాత్రగా వెళ్తారు. ఆదిత్య కల్యాణ మండపంలో ఏర్పాటు చేసినటువంటి కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలకు రాష్ట్రంలో బిజెపిని ఏ విధంగా అధికారంలోకి తేవాలి అనే అంశంపై సంపూర్ణమైన అవగాహన కలిగించి కార్యకర్తలకు కూడా భరోసా కల్పిస్తారు. నూతన అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కార్యకర్తల యోగా క్షేమాలపై కూడా ప్రత్యేకమైన దృష్టి సారించి కార్యకర్తల అభివృద్ధి భారతీయ జనతా పార్టీ అభివృద్ధి అనే విధంగా ప్రణాళిక రూపొందించి భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేయబోతున్నారని ఈ సందర్భంగా ఉట్టి శ్రీనివాసులు తెలిపాడు. జిల్లాలోని మేధావులు, భారతీయ జనతా పార్టీ సానుభూతిపరులు ,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులు అందరూ కలిసి "మేము సైతం బీజేపీ అభివృద్ధికి" అనే నినాదంతో మాధవ్ సభకు వచ్చి మద్దతు తెలపాలని ఉట్టి శ్రీనివాసులు పిలుపునిచ్చాడు.

## సభ్యత తెలియని సతీష్ రెడ్డి.....నిజాలు మాట్లాడేది నేర్చుకో

### సతీష్ రెడ్డి మహానాయకుడా టార్గెట్ చేయడానికి !!
### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



లోకేష్ బాబు సతీష్ రెడ్డిని టార్గెట్ చేయడానికి, సతీష్ రెడ్డి మహా నాయకుడేం కాదని,సభ్యత లేని సతీష్ రెడ్డి నిజాలు మాట్లాడేది నేర్చుకోవాలని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబులపై కడప జిల్లా వైకాపా నాయకులు చేసిన ఆరోపలపై ఆయన స్పందించారు. ప్రజాస్వామ్యంలో ఉన్నప్పుడు ప్రశ్నించే హక్కు ఉంటుందని కానీ ఏ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఉందో వైకాపా నాయకులు గుండెల మీద చేయి వేసుకొని మాట్లాడాలన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకా లను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం అమలు రావడం జరిగిందన్నారు. మహిళలకు ప్రతి ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు కూటమి ప్రభుత్వం అందజేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల కు ఈ నెలలో నగదు జమ చేయడం జరుగుతుంద న్నారు.అలాగే ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళల కు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులో రావడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగు లను గుర్తించి నిరుద్యోగ భృతి అందించేందుకు ప్రణాళిక కూడా కూటమి ప్రభుత్వం రూపొందించ డం జరుగుతుందన్నారు. వైకాపా ప్రభుత్వంలో పెట్టిన ధాన్యం బకాయిలను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు చెల్లించడం జరి గిందన్నారు. లోకేష్ బాబు సతీష్ రెడ్డి ని టార్గెట్ చేయడం ఏమిటని, సతీష్ రెడ్డి ఏమన్నా మహా నాయకుడా అని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు ఐదుసార్లు ఎమ్మెల్యే టికెట్, ఎమ్మెల్సీగా, శాసనమండలి సభ్యులుగా కూడా పనిచేసి ఇప్పుడు చంద్రబాబు, లోకేష్ బాబులను విమర్శించడం నీచ రాజకీయాలకు నిదర్శనం అన్నారు. లోకేష్ బాబు తనను అంతమొందించేం దుకు కుట్రలు పన్నుతున్నారని విక్రమార్కుడు సినిమాలో ని డైలాగులు ఎగిరెగిరి చెబుతున్న సతీష్ రెడ్డి తెలుగుదేశం లో ఉన్నప్పుడు ఏనాడైనా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్మో హన్ రెడ్డి లను ఏరోజైనా మాట్లాడావా అని సతీష్ రెడ్డిని ప్రశ్నించారు. సతీష్ రెడ్డి సమీప బంధువైన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డిని అంజాద్ భాషా సోదరుడు దుర్భాషలాడితే సతీష్ రెడ్డి స్పందించ కపోవడం దారుణం అని వైయస్ జగన్ భ్రమలో పడి బంధుత్వాలు,మిత్రులను మరిచిపోయి ఏం మాట్లాడుతున్నావో నీకే అర్థం కావడం లేదని సతీష్ రెడ్డికి సూచించారు. మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, నియోజకవర్గ సమస్యల కోసం ఏ రోజైనా జగన్ నిలదీశారా ? అని ఆయన సతీష్ రెడ్డిని ప్రశ్నించారు.

## ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ: మానవాళి మనుగడకు ప్రకృతి వ్యవసాయం తప్పనిసరి.

### సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.

ప్రజాభూమి, పులివెందుల



పులివెందులలోని మినీ సెక్రటేరియట్ లో పులివెం దుల డివిజనల్ వ్యవసాయ అధికారి ప్రభాకర్ రెడ్డి మూడవరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రా మస్థాయిలో రైతులల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తారంగా ముందుకు తీసుకు వెళ్లడానికి వ్యవసా య శాఖ సిబ్బంది , గ్రామస్థాయి సిబ్బందికి ఏఈఓ, విఏ ఏ, వి హెచ్ ఏ, ఎంపీఈఓ లకు ప్రకృతి వ్యవ సాయం విస్తృతంగా ముందుకు తీసుకెళ్లడానికి ఏ విధంగా వారిని ప్రభావితం చేయాలన్న విషయా ల పైన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపులివెందుల డివిజన్ సంబంధించిన మండల వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి, శివశంకర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, ఓబులేసు ప్రకృతి వ్యవసాయ అవసరం ఎంత అయినా ఉంది అన్నారు.పంటలు ఆరోగ్యంగా ఉండాలి అంటే అదేవిధంగా పండ్ల మొక్కల మధ్య నవధాన్యాలు వేసి వాటిని వల్ల భూమికి కర్బన శాతం పెరిగి కావాల్సిన పోషకాలని మొక్కలు బాగా వచ్చి దిగుబడి పెంచి మంచి పంటలు తీసు కోవచ్చని అన్నారు.రసాయన ఎరువుల భారం తగ్గి పెట్టుబడిని తగ్గించుకుని రైతు ఆరోగ్యమైన ఆహా రాన్ని సమాజానికి మంచి ఆహారాన్ని ఇస్తారని సదరు అధికారులు అన్నారు. అనంతరం శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ 3సంవత్సరాల నుండి ప్రకృతి వ్యవసాయం చేసే ప్రతీ రైతుకు పి జి ఎస్ ఆర్గానిక్ సర్టిఫికెట్స్ ను రైతు సాధికార సంస్థ ఉచితంగా ఇస్తూ, వారి ఎన్. ఎఫ్ ఉత్పత్తులను ప్రీమియం ధరకు లింక్ అప్ చేస్తూ 20-90 సెంట్స్ లలో ఎన్. ఎఫ్ చేసే రైతులకు లోకల్ మార్కెటింగ్ లింక్ అప్ చేయబడును అని తెలియజేసారు.ఊర్వి యాప్ నందు రైతులను నమోదు చేయు విధానం, ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ యొక్క ఉద్యేష్యం లను భాస్కర్ రెడ్డి వివరించారు. అలాగే రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చేర్మెన్ తల్లం విజయ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నందు ఆర్ ఎస్ కె ఇంచార్జెస్ ను ఉద్యేసించి సైన్స్ బి హైండ్ నాచురల్ ఫార్మింగ్ పై 40నిమిషాలు అవగాహనను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్స్ భాస్కర్ రెడ్డి, ప్రతాప్. డి ఎం ఎం టి ఎస్ యామినిలత,శ్రీనివాసులు,మస్తాన్ రెడ్డి,ఈశ్వర మ్మ ,ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

## మెరుగైన సదుపాయాలు కొరకు సిమెంట్ రహదారుల నిర్మాణానికి భూమి పూజ

### రాజంపేట టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,

ప్రజాభూమి ఒంటిమిట్ట:



రాజంపేట పట్టణం మునిసిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు నందు గాంధీ నగర్ లో 12 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శనివారం నాడు భూమి పూజ చేసిన రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాజంపేట నియోజకవర్గంలో మున్సిపాలిటీ మరియు ఆరు మండలాల అభివృద్ధికి సిమెంట్ రోడ్లు తాగునీరు ఇండ్లు మాలిక వసతులు కల్పించడం జరిగినది. అంతేకాకుండా వైసీపీ ప్రభుత్వంలో రాజంపేట నియోజకవర్గానికి ఏమి చేసింది లేదని కానీ మేము వచ్చిన సంవత్సర కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగినది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,రాజంపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, కౌన్సిలర్ బుజ్జమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులు గంప శివ, గుణకళ్ళ చిన్నా పార్లమెంట్ కార్యదర్శి సుబ్ర హ్మణ్యం నాయుడు, వార్డు ఇంచార్జ్ నాగమునా చారి, వినోద్ కుమార్, శంకరయ్య నాయుడు, పిచ్చయ్య నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కేశవ, టైగర్ హుస్సేన్, కిషోర్ కుమార్, తేజ, రత్నం నాయుడు, యువ నాయకులు పరుశురాం నాయుడు, తేజాల ఆనంద్, నాగేంద్ర, పాండురాజు, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## గండి క్షేత్రం కు కాలినడకన వెళ్లే భక్తులకు ఉచితంగా తాగునీరు సరఫరా

ప్రజాభూమి, వేంపల్లె



కాలి నడకన గండిక్షేత్రం కు చేరుకునే భక్తులకు ఉచితంగా చల్లని తాగునీరు అందించడం నిజంగా మానవతా విలువలను ప్రతిబింబిస్తుందని వేంపల్లె మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగేశ్వర బాబు తెలిపారు. శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా మొదటి శనివారం గండిక్షేత్రం లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకునేందుకు వందలాది మంది భక్తులు కాలినడకన గండిక్షేత్రం కు వెళుతున్నారు. వీరికి వేంపల్లి బైపాస్ రోడ్డు నందు గల బృందావనం కాలనీ వద్ద మానవత రీజనల్ చైర్మన్ చల్లా బాలాజీ ఆధ్వర్యంలో భక్తులకు చల్లటి తాగునీరు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మానవత ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ప్రేరణ గా మారుతాయని అన్నారు. కాలినడకన వెళ్లే భక్తులకు నీరు అందించడం వల్ల అలసిపోయిన వారికి ఎంతో ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, సతీష్ , మీగడ రామమునిరెడ్డి, తేజ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు పర్యావరణ ప్రగతికి మెట్లు - ట్రిపుల్ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

ప్రజాభూమి, వేంపల్లె



స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ జాతీయ సేవా సామాజిక సంస్థ 6 వ విభాగం నిర్వహణ అధికారి డా. డి కోనప్ప ఆధ్వర్యంలో శనివారం ట్రిపుల్ ఐటీ లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డైరెక్టర్ కుమారస్వామి గుప్తా ట్రిబుల్ ఐటీ లోని గ్రంథాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారమని, ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పచ్చదనం అత్యవసరమన్నారు. అదేవిదంగా ప్రతి విద్యార్థి ట్రిబుల్ ఐటీ చేరిన మొదటి సంవత్సరమే ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్క నాటాలని, నాటిన మొక్కకి విద్యాలయంలో ఉన్నంత వరకు నీరు పోసి పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి డాక్టర్ పెనుకొండ రవికుమార్, విద్యాధికారి రమేష్ కైలాస్, క్యాంపస్ నిర్వహణ అధికారి పవన్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి


## నవోదయ ప్రవేశ పరీక్షకి దరఖాస్తు చేసుకోవడానికి 29 తుది గడువు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం తర్లపాడు మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యాసంవత్సరంలో ఆరవ తరగతి ప్రవేశానికి ఈనెల 29 లోగా దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయ ప్రాచార్యులు శ్రీ బ్రహ్మానంద్ రెడ్డి ఈ రోజ ఒక ప్రకటనలో తెలియజేయునది ఏమనగా ఇంతకు ముందు సూచించిన విధంగా కుల ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్లో అప్లోడ్ చేయడంలో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్న కారణంగా అవి ఈ సమయంలో అవసరం లేదని విద్యార్థులే నేరుగా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు. పశ్చిమ ప్రకాశం జిల్లాలోని ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పత్రికా ముఖంగా కోరారు.

## మునిసిపల్ అధికారులు డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి వైసీపీ మైనార్టీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్

ప్రజాభూమి మార్కాపురం



మార్కపురంలోని భగత్ సింగ్ కాలిని రోడ్డులో డ్రైనేజీ సమస్య కారణంగా మురికి నీరు రోడ్డుపైకి వచ్చి ప్రజలు అవస్థలకు గురవుతున్నారని, ఈ సమస్యపై ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని పరిష్కరించాలని వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ డిమాండ్ చేశారు. ఈ భగత్ సింగ్ కాలనీ రోడ్డులో అంగన్వాడి పాఠశాల మరియు డి స్ ప్రైవేట్ స్కూల్ స్కూళ్లు ఉన్నాయని ఇక్కడ మురుగు నీరు రోడ్డుపైకి రావడం వల్ల స్కూల్ కు వచ్చే చిన్నపిల్లలు మరియు ప్రజలకు తీవ్ర అవస్థ ఏర్పడిందని పేర్కొన్నారు. పిల్లలు మరియు ప్రజల అవస్థలను పరిగణనలో తీసుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ ప్రజల కనీస అవసరాల తీర్చలేకపోతోందని, స్కూలుకు వచ్చే పిల్లలు, మరియు ప్రజలు ఎదుర్కొనే మురుగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాము..

## కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణంలోని కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంకమలా కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎంపీ పుల్లయ్య ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వ హించడం జరిగింది . అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దినోత్సవం ప్రతిఏటా జూలై 26న దేశవ్యాప్తంగాజరుపబడుతుంది. 1999 జూలై 26న భారత సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ రోజును కార్గిల్ విజయదివాస్జరుపుకుంటున్నామని తెలియజేశారు ఈరోజు దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద జరిగే వేడుకల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు పాల్గొని అమరల వీరులకు నివాళులు అర్పిస్తారు అని తెలియజేశారు అనంతరం జరిగిన కార్యక్రమాలలో విద్యార్థులు కార్గిల్ విజయ్ దివాస్ ఆకారంలో కూర్చుని, దేశభక్తిని చాటేటువంటి పిరమిడ్స్ రూపాలతో విద్యార్థులను అలరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు

## ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపించండి మంత్రిని కోరిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోనే పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ నందు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ పివి కృష్ణారావు కలిసి వినతి పత్రం అందించారు.. మార్కాపురంలోని పలకల పరిశ్రమతో పాటు పలు పరిశ్రమలు ఉన్నప్పటికీ అభివృద్ధి లేక వెనకబడిపోతూ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు జీవన ఉపాధి కోసం వలసలు వెళ్ళవలసిన పరిస్థితి నెలకొన్న తరుణంలో మార్కాపురం లోని పరిశ్రమలను నూతన రూపుదిద్దాలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను పివి కృష్ణారావు కోరారు.. వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో ఎంతోమంది కార్మికులు ఉన్నప్పటికీ జీవనోపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వలసలు వెళ్ళవలసిన పరిస్థితి వచ్చిందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దయచేసి కార్మికులకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు డాక్టర్ కిరణ్ సతీష్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ్ దినోత్సవం 26 సంవత్సరం వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జై జవాన్ మాజీ సైనికుల సంక్షేమ సంగం శీలం హరినారాయణ రెడ్డి అధ్యక్షులు సతికెల రామకృష్ణ ఉపాధ్యక్షులు వాకి చెర్ల శేష సాయి కార్యదర్శి మార్కాపురం వారి ఆధ్వర్యంలో 26వ తేదీ ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి , జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు ఇమ్మడి కాశీనాథ్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కృష్ణారావు పట్టణ ప్రముఖ గుంటూరు.డాక్టర్ మేజర్ ఎం రాంబాబు అమర జవాన్లకు పుష్పగుచ్చము సమర్పించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమమునకు మల్లికార్జున ఎం చిన్నయ్య , అధిక సంఖ్యలో మాజీ సైనికులు వీరనారీమణులు పాల్గొన్నారు.

## పి4 పథకంపై ఆర్డీవో రామ్మోహన్ అధికారులతో సమీక్ష

ప్రజా భూమి, రామచంద్రపురం



ఆగస్టు నాలుగో తేదీ లోపల రామచంద్రపురం మండలంలో పి 4 పథకం లో మార్గదర్శకలను గుర్తించాలని తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ అధికారులను ఆదేశించారు. తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం లోని రెవెన్యూ కార్యాలయంలో తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ అధికారులతో పి4 పథకం పై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఇప్పటికే ఈ యొక్క పథకం ద్వారా 1247 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. ఆ బంగారు కుటుంబాలను ఆర్థికంగా ముందుకు వెళ్లేందుకు ఆగస్టు నాలుగో తేదీ లోపల మార్గదర్శకులను గుర్తించాలన్నారు. మార్గదర్శులలో ఆర్థికంగా సహాయం చేసేవారు, పథకాలు లబ్ధి చేకూరేలా అవగాహన కల్పిస్తూ ప్రోత్సహించేలా ఉండే వారిని ఇలా రెండు రకాలుగా గుర్తించాలన్నారు. బంగారు కుటుంబాలలో అవసరమైన ఏ ఏ అవసరాల ఉన్నాయో వాటిని సర్వే చేసి గుర్తించాలన్నారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగా ముందుకు వెళ్లేందుకు మార్గదర్శకులు దత్తత తీసుకునేలా అధికారులు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మధుసూదన్ రావు, డిప్యూటీ ఎమ్మార్వో యుగంధర్, రెవెన్యూ, మండల ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలుష్య కోరల్లో పారిశ్రామిక వాడ....!!-ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీకే కాంట్రాక్టు

**-జనాల నెత్తిన విష రసాయనాలు**
**-పట్టించుకోని కాలుష్య నియంత్రణ శాఖ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్





ఏ పార్టీ అధికారంలో ఉంటే పార్టీకి సలాం కొడుతూ పనులను ఇచ్చేయడం తమ పరిశ్రమల్లో వచ్చే వ్యర్థాలను జనం నెత్తిన పారేయడమే అన్నట్లు గా హిందూపురం పారిశ్రామిక వాడలోని రసాయనాల పరిశ్రమల నిర్వాహకుల వైఖరి. హిందూపురం పారిశ్రామిక వాడలో పలు రసాయానాల పరిశ్రమలు ఉన్నాయి. వీటి నుండి వచ్చే వ్యర్థాలు విషపూరితమైనవి. వాటిని నిబంధల ప్రకారం అనేక జాగ్రత్తలు తీసుకుని, వాటిని ఇతర ప్రాంతాలకు తరలించాలి. అయితే అది ఖర్చుతో కూడుకున్నది కావడంతో వారు మరో ఎత్తుగడ వేశారు. వ్యర్థాలను తరలించే పనిని ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకులకు అప్పజెప్పుతున్నారు. దీంతో ఎక్కడా పడితే అక్కడ విష రసాయనాలను పారేస్తున్నారు. హిందూపురం పారిశ్రామిక వాడతో పాటు సమీప గ్రామాల భూములు కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయి. పరిశ్రమ నిర్వాహకులపై, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వారికి అధికార పార్టీ నేతల అండదండలు ఉండడంతో వారిపై కనీస చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీంతో గాలితో పాటు భూమి సైతం కాలుష్యం అవుతోంది.

**భూమిపైనే రసాయానాల వ్యర్థాలు..**

తూమకుంట, గోళ్ళాపురం పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన ఉక్కు రసాయన పరిశ్రమల నుండి వెలువడే విష వాయువు పీల్చే ప్రజలకు మరో బహుమానంగా పరిశ్రమల నుంచి వచ్చిన వ్యర్థాలను చుట్టు పక్కల పారివేయడం వల్ల భూమి సైతం కాలుష్యం అవుతోంది. పారిశ్రామిక వాడలో 8 రసాయన, 22 వరకు స్టీల్ పరిశ్రమలున్నాయి. వీటి నుండి వచ్చే వ్యర్థాలు భూమి లోపల సుమారు 50 అడుగుల లోపలకు వేసి పూడ్చాలి. అయితే ప్రజాప్రతినిధులే ఏజెంట్లుగా మారి పరిశ్రమల నుంచి వచ్చిన వ్యర్థాన్ని ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు చేసి జన నివాసం లేని ప్రాంతాల్లో వేస్తున్నారు. ఆ చుట్టు పక్కల ఒక పిచ్చిమొక్క కుడా మొలవదు. ఇది చాలదన్నట్లు రసాయన పరిశ్రమల నిర్వాహకులు వారి పరిశ్రమల నుంచి వెలవడే రసాయనాల వ్యర్థాలను చిన్న కాలువలు చేసి బయటకు వదలడంతో ఆ కాలువల ద్వారా రసాయన నీరు మురుగు నీటిలో కలిసి పోయి నిలిచి పోయి తూమకుంట గ్రామంలో సైతం తీవ్ర దుర్వాసన వెదజల్లుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ నీరు భూమిలో ఇంకి బోరు బావుల నుంచి వచ్చే నీరు కలుషితంగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నీరు తాగి గతంలో మేకలు, గొర్రెలు కూడ మృత్యువాత పడ్డాయి. అయినప్పటికి కాలుష్య నియంత్రణ, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. కాలుష్య నియంత్రణ శాఖ మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నట్లు విమర్శలు ఉన్నాయి

**కాలుష్యం దెబ్బకు అల్లాడుతున్న గ్రామాలు**

హిందూపురం తూమకుంట, గోళ్ళాపురం పారిశ్రామిక వాడతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు కాలుష్యపు కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నాయి. ఈ ప్రాంత ప్రజలు కాలుష్యం దెబ్బతో అల్లాడి పోతున్నారు. పంటలు సైతం తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఇక్కడి పరిశ్రమల నుంచి వచ్చే పొగలు మేఘాలను తలపిస్తాయి. ఈ ప్రాంతంలో వాహనాలు నడపడానికి ఇబ్బందికరంగా ఉంటుంది. పారిశ్రామిక వాడ సమీపంలో నివసించే గ్రామాల ప్రజలు శ్వాస కోశ, చర్మవ్యాధులతో అల్లాడి పోతున్నారు. ఇక రసాయన పరిశ్రమలు వ్యర్థ రసాయన పదార్థాలు భూముల్లోకి యథేచ్చగా వదిలేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు సైతం కలుషితమవుతున్నాయి. ఈ ప్రాంత ప్రజలకు పారిశ్రామిక వాడ శాపంగా మారింది. వారి జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కేవలం మొక్కజొన్న పంటలను మాత్రమే రైతులు సాగుచేస్తున్నారు. ఇందులో సైతం దిగుబడి తక్కువగా వస్తోంది. ఈ ప్రాంతానికి అతి పెద్ద ఆధారంగా నిలిచి పట్టు పరిశ్రమ కాలుష్యం దెబ్బతో చితికిల పడింది. ప్రమాదకర వ్యర్థ పదార్థాలను బయటకు వదులుతుండ టంతో గ్రామీణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 50 సంవత్సరాలు దాటిన వారికి కంటి చూపు మందగి స్తోంది. పరిశ్రమల కారణంగా గ్రామాల్లో వ్యవసాయం, పాడిపరిశ్రమ దెబ్బతింది. స్థానికులకు ఇటు పరిశ్రమల్లో ఉపాధి లభించక అటు తమకు ఉన్న భూముల్లో పంటలు పండకపోవడం తదితర కారణాలతో నిరాశ్రయులు అవుతున్నారు. వీటితో పాటు వ్యర్థాల వల్ల అక్కడ ఉన్న చెట్లు ఎండి పోవడంతో పాటు భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది.

**నిబంధలు ఇవే......**రసాయన, స్టీల్ పరిశ్రమల యాజమాన్యాలు కాలుష్య నియంత్రణ మండలి సూచనల మేరకు పరిశ్రమల నుండి వెలువడే రసాయన వ్యర్థాలను తమ పరిశ్రమ ప్రాంగణంలో నిలువ చేసి శుద్ధి చేయాలి. ఘన వ్యర్థాలను నిలువ చేసి జనసంచారం లేని, నివాసాలకు దూరంగా సుమారు 50 అడుగుల లోతు వ్యర్థాలను వేసి దానిపై మట్టి వేసి పూడ్చాల్సి ఉంది. లేని పక్షంలో ఈ వ్యర్థాలను కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం రీసైక్లింగ్ చేయడానికి విశాఖపట్నం లేదా నాయుడుపేట పంపించాలి. అందుకు అత్యధికంగా ఖర్చవుతుంది. అందువల్ల ఈ యాజమాన్యాలు ఇలా వ్యవహరిస్తున్నారు. దీంతో పాటు కాలుష్య మండలి నిబంధనలు పాటించాలి. అయితే వీటిని పాటించడం వల్ల అధిక ఖర్చులు వస్తాయని భావించి పరిశ్రమ నిర్వాహకులు అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ నాయకులకు వ్యర్థాలను తరలించే కాంట్రాక్టు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.

## విద్యార్థులు కంటిపట్ల జాగ్రత్తగా వహించాలి
### ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బడన్నపల్లి గ్రామం నందు ఎంపీయుపి పాఠశాల యందు విద్యార్థులకు కంటి పరీక్షలు అనే కార్యక్రమంలో భాగంగా ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప,హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉరుకుందప్ప మాట్లాడుతూ, కంటికి సంబంధించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే ఏ ఏ ఆహార పదార్థాలు తింటే కంటిచూపు మెరుగవుతుందో అనే విషయాల గురించి పిల్లలకి అవగాహన కల్పించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి,హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు ఏఎన్ఎం రాజేశ్వరి, ఎంఎల్ హెచ్పి అశ్విని,ఆశా కార్యకర్త అలివేలమ్మ పాల్గొన్నారు.

## మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం పైపరిటాల శ్రీరామ్ స్పందన

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



రాజకీయాలు చేసేందుకో లేక పబ్లిసిటీ కోసం తాము మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని చేపట్టలేదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు.మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం రెండవ రోజు కూడా కొనసాగింది. ధర్మవరం పట్టణంలోని 17వ వార్డు సంజయ్ నగర్ లోని బండి సత్రం పాఠశాల, 18వ వార్డు గాంధీనగర్ లోని మున్సిపల్ స్కూల్ వద్ద గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం గురించి ముందు రోజే చాటింపు ద్వారా ప్రజలకు తెలియజేశారు. వందలాది మంది వచ్చి తమ సమస్యలను చెప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పరిటాల శ్రీరామ్ స్వయంగా ప్రజల సమస్యలను ఓపిగ్గా వింటూ ప్రతి ఒక్క అర్జీపై స్థానిక నాయకులకు బాధ్యతలప్పగించారు.ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి ఏ అధికారి వద్దకు వెళ్తే పరిష్కారం అవుతుందన్నది చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ, తాము తీసుకుంటున్న ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలన్నదే మా లక్ష్యమని అయితే కొన్నింటికీ రాష్ట్ర స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వీలైనన్ని ఎక్కువ సమస్యలకు పరిష్కారం చూపిస్తామన్నారు. దీనిపై వారు మరోసారి తమ వద్దకు రాకుండా మా నాయకులే పరిష్కారం చూపిస్తారని లేదంటే అది ఎందుకు జరగలేదో వివరణ కూడా ఇస్తారన్నారు.ఇది రాజకీయాల కోసం చేస్తున్న కార్యక్రమం కాదని ఆ రోజు మేము ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామన్న భరోసా ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కనీసం చిన్న చిన్న సమస్యలు కూడా తీర్చకపోతే అది మా తప్పవుతుందన్నారు. అందుకే నేరుగా ప్రజల వద్దకే వెళ్లి అర్జీలు స్వీకరిస్తున్నామన్నారు.గతంలో నాయకులు గుడ్ మార్నింగ్ కార్యక్రమం చేపట్టి ఎంత వరకు ప్రజల సమస్యల్ని పట్టించుకున్నారో అందరికీ తెలుసునన్నారు. ఫేస్ బుక్ లైవ్ లు పెట్టుకుని,లైక్ లు, షేర్ల కోసం ఈ కార్యక్రమం చేపట్టలేదన్నారు. చిత్తశుద్ధితో ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్నదే మా ఉద్దేశ్యం అన్నారు.తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం మంత్రి సత్యకుమార్ తో పాటు అధికారులందరితో కలిసి కూర్చొని చర్చిస్తామన్నారు. మరోవైపు మద్యం కుంభకోణంలో పక్కా ఆధారాలతోనే అరెస్టులు జరుగుతున్నాయన్నారు.వేరే ఇతర నేరాల నుంచి తప్పించుకోవచ్చు కానీ ఆర్థిక నేరాల నుంచి ఎవరూ తప్పించుకోలేరన్నారు.మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలంటూ వైసీపీ నాయకులు అసలు విషయాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అవినీతికి ప్రతి నాయకుడు మూల్యం చెల్లించుకుంటారని శ్రీరామ్ స్పష్టం చేశారు

## పులివర్తి లక్ష్మీ భారతి కి నివాళులు అర్పించిన బిజెపి,సిపియమ్ నాయకులు

**-ఎమ్మెల్యే పులివర్తి నాని ని పరామర్శించిన బిజెపి నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి, సి.పి.యమ్ నాయకుడు కందారపు మురళి.**

ప్రజా భూమి ,చంద్రగిరి:





చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాతృమూర్తి,పులివర్తి లక్ష్మీ భారతి కి నివాళు లర్పించేందుకు పాకాల మండలం, అదేనపల్లి పంచాయతీ, పులివర్తివారిపల్లి గ్రామానికి చేరుకున్న, బిజెపి నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి,సి.పి.యమ్ నాయకుడు కందారపు మురళి పులివర్తి లక్ష్మీ భారతి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలిఘటించారు. అనంతరం పులివర్తి నాని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన బిజెపి నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి,సి.పి.యమ్ నాయకుడు కందారపు మురళి.

## బిజెపి ఆధ్వర్యంలోకార్గిల్ విజయోత్సవ దినోత్సవం.!

ప్రజా భూమి ,చంద్రగిరి:



చంద్రగిరి టవర్ క్లాక్ దగ్గర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్గిల్ విజయం దినోత్సవంనిర్వహించారు.1999 జూలై 26వ తేదీన కార్గిల్ విజయోత్సవ దినోత్సవ సందర్భంగా, వీరమరణం పొందిన సైనికుల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ, వీర మరణం పొందిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కే. వెంకట ముని మాట్లాడుతూ సైనికులు సరిహద్దులలో తమ ఛాతీలపై తూటాలు లెక్కచేయకుండా ఉన్నారు, కాబట్టే మనం ఈరోజు జీవించుచున్నామని తెలిపారు. అనంతరం కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు టి. సుబ్రహ్మణ్యం యాదవ్, భారతీయ జనతా పార్టీ చంద్రగిరి మండల అధ్యక్షులు కాకి మాను మునిరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఇందు శేఖర్, మండల ఉపాధ్యక్షులుటి.ఏ ప్రసాద్, మాజీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ యాదవ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సంగీతం దొరస్వామి , దొరస్వామి నాయుడు, మోహన రాజు, తదితరులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677